www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 66 మంగళవారం, జూలై 21, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## పామాయిల్ పెంపకం రైతులకు
# ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ధోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోద్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- మంత్రి తుమ్మలతో కలసి ప్రారంభించిన భట్టి



**ఖమ్మం,జులై 20 :** పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శు భాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు మిగతా2లో...




## మేడిగడ్డ మరమ్మతులకు
# రంగం సిద్ధం...

- చివరి దశకు చేరుకున్న పరీక్షలు
- నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ పనులు
- భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ
- శాస్త్రీయ విధానంతో కాళేశ్వరం బ్యారేజీల పునరుజ్జీవనం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

## నేడు,రేపు కొడంగల్‌లో
# సిఎం పర్యటన




# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం..యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 20 :** పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యా నించారు. ఈ సమావేశాలు జరుగుతా యని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ మిగతా2లో...

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

- వెల్ఫేర్ సొసైటీ సమీక్షలో డిజిపి సివి ఆనంద్



**హైదరాబాద్,జులై 20 :** పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే తెలంగాణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్స్పష్టం చేశారు. డీజీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ సొసైటీ , ఆరోగ్య భద్రత విభాగాల సమీక్ష సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, వాటి పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది జీవన ప్రమాణాలను మిగతా2లో...



# క్షేత్ర స్థాయి పర్యటనలకు పవన్ కళ్యాణ్ దూరం?

- మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచే విధి నిర్వహణ

**అమరావతి,జులై 20 :** ఇటీవల కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అధికారిక కార్యక్రమాలకు అందుబాటులోకి రావాలని నిర్ణయించుకు న్నారు. ఈ మేరకు పిఠాపురం, పార్వతీపురం మన్యం జిల్లాలో ని పెదపెంకి గ్రామం, రాజమహేంద్రవరం మిగతా2లో...

# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

- పోచారం శ్రీనివాస్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలి
- పార్టీలో చేరిన బాన్సువాడ నేతలకు కెటీఆర్ ఆహ్వానం



**హైదరాబాద్,జులై 20 :** బాన్సువాడలో కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చినా బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

మిగతా2లో...

## యువతపై లాఠీ-చార్జ్..స్పందించిన
# రాహుల్ గాంధీ






# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

**హైదరాబాద్,జులై 20 :** క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు మిగతా2లో...

# జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

- పరీక్షల నిర్వహణా లోపాలపై ప్రశ్నలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు
- పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత
- దీక్ష విరమిస్తున్నట్లు సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడి



**న్యూఢిల్లీ,జులై 20 :** నీట్, ఇతర పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన ఓ లేఖను ఆయనకు అందజేశారు. సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా సుమారు మిగతా2లో...

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

- ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు
- బాన్సువాడ ఘటనపై స్పందించన ప్రభుత్వం
- నిమ్స్‌లో బాలింతను పరామర్శించిన హరీష్ రావు



**హైదరాబాద్,జులై 20 :** ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నార హరీశ్‌రావు తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్లరక్తకణాలు తగ్గాయి.. కిడ్నీ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్లతో మిగతా2లో...

# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం...

**హైదరాబాద్,జులై 20 :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నా యని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ , నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలు నేల స్వభావం, పునాదులు, కాంక్రీట్ నిర్మాణం, ఇతర నిర్మాణ భాగాలపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆ పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని, వాటి ఫలితాలను ఐఐటీ బొంబాయికి పంపించగా, అక్కడ నిపుణులు సమగ్ర పునరుద్ధరణ డిజైన్లను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం డయాఫ్రం వాల్ నిర్మాణం పునరుద్ధరణలో భాగం కావచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని సాంకేతిక నివేదికలను పరిశీలించిన అనంతరమే తుది మరమ్మతుల విధానాన్ని నిర్ణయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ, జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ , కేంద్ర జల సంఘం సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పునరుద్ధరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞులైన ఇంజినీర్ల సేవలను ప్రభుత్వం వినియోగిస్తోందని, కల్నల్ పరిక్షిత్ మెహ్రా నేతృత్వంలోని సమన్వయ కమిటీ పరీక్షలు, సాంకేతిక ప్రణాళికలను పర్యవేక్షిస్తూ పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పునరుద్ఘాటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాస్త్రీయ పరీక్షలు, నిపుణుల రూపకల్పన, చట్టబద్ధ భద్రతా అనుమతులు పూర్తయిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ కీలక ప్రాజెక్టును శాశ్వత భద్రతతో పునరుద్ధరించి రాష్ట్ర అవసరాలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు.సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు. ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అంద జేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తు న్నామని పేర్కొన్నారు. అజఖీఇ పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ప్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మోరీల్ శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశాం. పెద్దాయన పోచారంను గెలిపిస్తే పోయి పోయి మునిగిపోయే పడవ కాంగ్రెస్ పార్టీలో చేరిండని ఎద్దేవా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరి కుడిదిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నడు. ఈ సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాన్సువాడలో మరోసారి గులాబీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరఫున గెలిచి పార్టీ మారారని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కూడా బాగోలేదని ఆయనకు అర్థమైందన్నారు. ఈ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ మారనని చెప్పిన పోచారం చివరకు మాట తప్పి పార్టీ మారారని ఆరోపించారు. స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. పోచారం తన రాజకీయ భవిష్యత్తును తానే సమాధి చేసుకున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కూడా కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేశారని ఆరోపించారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి కూడా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఏ సభ పెట్టినా కేసీఆర్‌ను విమర్శించడమే సీఎం పనిగా మారిందన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, షాపుల్లో ఎరువుల సంచులు లేకపోతే యాప్‌లో కనిపించినా ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఢిల్లీకి పంపేందుకు సంచులు ఉంటున్నాయని, కానీ రైతులకు మాత్రం అందడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పిల్లర్లు కుంగి 31 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు మరమ్మతులు ఎందుకు చేపట్టలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి ప్రతిరోజూ నీరు కిందకు వెళ్తున్నా పంపింగ్ చేయడం లేదన్నారు. రిజర్వాయర్లు డెడ్ స్టోరేజ్‌కు వెళ్తే ప్రభుత్వం మాత్రం 'కోల్డ్ స్టోరేజ్'లోకి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం అవసరమైతే రక్తమే కాదు ప్రాణాలు కూడా ఇస్తామని బీఆర్ఎస్ ఎప్పుడూ చెప్పిందని కేటీఆర్ అన్నారు.

# క్షేత్ర స్థాయి పర్యటనలకు పవన్ కళ్యాణ్ దూరం?

(మొదటి పేజీ తరువాయి)

పుష్కర ఘాట్ల సందర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అయితే క్షేత్ర స్థాయి పర్యటనల సందర్భంగా జనసమూహం మధ్యకు వెళ్లిన సందర్భంలో శస్త్ర చికిత్స చేసిన భుజానికి ఏ మాత్రం అసౌకర్యం కలిగినా గాయం తిరగబెడుతుందని, అలాంటి పరిస్థితి ఏర్పడితే మరోమారు సరిచేయడం కూడా క్లిష్టతరమవుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఎడమ భుజానికి కూడా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. కనీసం మరో రెండు వారాల పాటు క్షేత్ర స్థాయి పర్యటనలకు దూరంగా ఉండాలని వైద్యులు ఉప ముఖ్యమంత్రివర్యులకు సూచించారు. వైద్యుల సలహా మేరకు క్షేత్ర స్థాయి పర్యటనల షెడ్యూలు మార్చాలని కార్యాలయ అధికారులకు సూచనలు చేశారు.అదే సమయంలో అధికారిక కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి విధులు నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పది నిమిషాల పాటు నడ్డాతో భేటీ అయ్యారు. వారి డిమాండ్లను పరిశీలించి, ప్రభుత్వంలోని సంబంధిత స్థాయిలో చర్చిస్తానని నడ్డా హామీ ఇచ్చారని సౌరవ్ దాస్ తెలిపారు. అయితే.. ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన హామీలు లభించలేదని, డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. జేపీ నడ్డాకు సమర్పించిన లేఖలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర విమర్శలు చేసింది సీజేపీ. నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం లీకేజీ సహా ఇతర పరీక్షల నిర్వహణలో తలెత్తిన లోపాలకు మంత్రి బాధ్యత వహించాలని పేర్కొంది. సీబీఎస్ఈ 12వ తరగతి పోర్టల్ సమస్యలు, సీయూఈటీ పరీక్షల్లో జాప్యం వంటి పరిణామాలు వంటివి కూడా వైఫల్యాలేనని ఆరోపించింది. పరీక్షల వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టడంలో ధర్మేంద్ర ప్రధాన్ విఫలమయ్యారని సీజేపీ పేర్కొంది. ఇకపోతే ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం సోనమ్.. తన దీక్షను విరమించారు. దీంతో గత 23 రోజులుగా ఆయన చేస్తున్న దీక్ష ముగిసినట్లు అయింది. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్, విద్యావ్యవస్థలోని లోపాలు నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారు. జూన్ 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆయన ఈ దీక్ష ప్రారంభించారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ఆయన చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆయన్ని సప్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆయన తన దీక్షను కొనసాగించారు. సోనమ్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఆదివారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

# నేడు,రేపు కొడంగల్‌లో సిఎం పర్యటన

**హైదరాబాద్,జులై 20 :** నేటి నుంచి రెండు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఎడ్యుకేషన్ హబ్ పనుల పరిశీలించి, నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు దుద్యాల్ మండలం, హకీంపేట గ్రామంలోని ఎడ్యుకేషన్ హబ్ ను పరిశీలించనున్నారు. సాయంత్రం 5 గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించనున్నారు. రాత్రికి కొడంగల్ లోనే బస చేయనున్న ముఖ్యమంత్రి, బుదశారం 10 గంటలకు స్థానిక నాయకులు, సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ప్రకటించారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మెరుగుపరచడం, వారి కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించేందుకు శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పోలీసు పిల్లల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే జేఈఈ, నీట్‌తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ఉన్నత విద్యను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సిబ్బందికి వివాహ రుణాలు, వైద్య రుణాలు, విద్యా రుణాలు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు, అదనపు కార్పస్ ఇన్సూరెన్స్, వివిధ గ్రాంట్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా సమగ్ర ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు డీజీపీ వివరించారు.

వెల్ఫేర్ సేవలను పూర్తిగా డిజిటలైజ్ చేసి పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని, హోదాల వారీగా వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖకు చెందిన కమర్షియల్ కాంప్లెక్స్‌ల అద్దె రేట్లను పారదర్శకంగా నిర్ణయించి, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లీజుకు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో డీజీ మహేష్ ఎం. భగవత్, ఏడీజీ సంజయ్ జైన్, షహనవాజ్ ఖాసిం, గజరావు భూపాల్, ఉదయ్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్, గోపీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

(మొదటి పేజీ తరువాయి)

బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి పసిగుడ్డులకు ఇన్‌ఫెక్షన్ సోకిందని తెలిపారు. బాలింతల నుంచి పాలు తాగడం వల్ల నీలోఫర్‌లో పసిగుడ్డులు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలింతలు పూర్తిగా కోలుకోకుండా పసిగుడ్డులను ఎవరు చూసుకుంటారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరుగురికి 10వ తేదీన ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11వ తేదీన సిజేరియన్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. థియేటర్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు అంటున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కూడా కారణమని అంటున్నారని అన్నారు. కాలం చెల్లిన మందులు వాడినందుకే ఈ పరిస్థితి వచ్చింటున్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు.

# యువతపై లాఠీచార్జీ.. స్పందించిన రాహుల్ గాంధీ

**హైదరాబాద్:జులై 20** కాక్రోచ్ పార్టీ సోమవారం చేపట్టిన చలో పార్లమెంట్ యాత్రపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేసిన విషయం తెలిసిందే. శాంతియుతంగా జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు సాగుతున్న యువతను పోలీస్ బలగాలు అడ్డగించాయి. ఎలాంటి హెచ్చరికలు లేకుండానే వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ తరహా చర్య సరైంది కాదని మండిపడ్డారు.

"యువత చేస్తున్న పనిలో ఏమాత్రం తప్పు లేదని, కానీ ప్రభుత్వం, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు మాత్రం అత్యంత అసహ్యకరమైనది.

విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడం వంటివి ఏమాత్రం సరైన ప్రవర్తన కాదు, ఇది ప్రజాస్వామ్యయుత భారతీయ విధానం కాదు , ఇలా వ్యవహరించడం హేయమైన చర్య," అని రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు.

# ఎస్సీ గురుకుల పాఠశాల కళాశాలలో దయనీయ స్థితి

**- అధికారుల నిర్లక్ష్యంపై పేరెంట్స్ కమిటీ మండిపాటు -- విద్యార్థుల రక్షణార్థం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఫ్యాన్ల వితరణ**









**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 20(పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా / మల్లంపల్లి: ఏటూరునాగారం (మల్లంపల్లి) వద్ద తాత్కాలికంగా కొనసాగుతున్న) టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వం విద్యాశాఖ అధికారుల ఘోర నిర్లక్ష్యం, ముద్దు నిద్ర వల్లే ఈ దుస్థితి దాపురించిందని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల గదులలో ఫ్యాన్లు లేకపోవడంతో తీవ్రమైన ఉక్కపోత, విపరీతమైన దోమల కాటుతో విద్యార్థులు రాత్రుళ్లు నిద్రలేక అనారోగ్యం బారిన పడుతున్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న ఉదాసీనతను చూసి చలించిపోయిన పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు అర్షం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని, కమిటీ సభ్యులు రాజేందర్, దుర్గం సమ్మయ్య ప్రముఖులు కోడెపాక రాజు, సత్యనారాయణ కలిసి తక్షణమే స్పందించారు. పిల్లల బాధలను స్వయంగా చూసి తట్టుకోలేక, అందరూ కలిసి తమ స్వంత ఖర్చులతో సీలింగ్ ఫ్యాన్లను కొనుగోలు చేసి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి అందజేశారు. గురుకులంలో నెలకొన్న దారుణ పరిస్థితులు - భద్రత కరవు : మూత్రశాలలు, స్నానాల గదుల లేమి: హాస్టల్‌లో విద్యార్థులకు కనీసం బాత్ రూమ్స్ లేకపోవడం అత్యంత దారుణం. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు బకెట్ చేతపట్టుకుని ప్రాణాలకు తెగించి పక్కనే ఉన్న అడవిలోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తలుపులు, కిటికీల కొరత: గదులకు సరైన తలుపులు, కిటికీలు లేకపోవడంతో అడవి ప్రాంతం నుండి విషసర్పాలు, కీటకాలు లోపలికి వచ్చే ప్రమాదం పొంచి ఉంది. వేలాడుతున్న విద్యుత్ తీగలు : ప్రతి రూమ్ లోనూ స్విచ్ బోర్డులు ప్రమాదకరంగా బయటకు వేలాడుతున్నాయి. విద్యార్థులు పొరపాటున వాటిని తాకితే కరెంట్ షాక్ వచ్చే తీవ్ర ముప్పు పొంచి ఉంది. అడవి ప్రాంతంలో ఉన్న ఈ హాస్టల్ పిల్లలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయింది.ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, స్థానిక జిల్లా మాతృమూర్తి, మంత్రి ధనసరి అనసూయ సీతక్క మరియు జిల్లా కలెక్టర్ ఈ సమస్యలపై స్పందించకపోవడం, కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం అత్యంత విచారకరమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు తమ నిద్ర మత్తు వీడి, ఈ అడవి ప్రాంత గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకోకుండా తక్షణమే శాశ్వత వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పట్టించుకోని తరుణంలో విద్యార్థుల క్షేమం కోసం ముందుకు వచ్చి స్వంత నిధులతో ఫ్యాన్లను వితరణ చేసిన పేరెంట్స్ కమిటీ బృందానికి, దాతలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# రేగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన.

**జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్.**



**రేగొండ,జులై 20 (పీపుల్స్ న్యూస్)**
రేగొండ పోలీస్ స్టేషన్ ను సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, రేగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ సందర్భంగా ఎస్‌ఐలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిధి కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ వారికి సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని అడిషనల్ ఎస్పి సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సందర్శనలో ఎస్పీ నరేష్ కుమార్ తో స్థానిక ఎస్‌ఐలు సుధాకర్, హేమ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పాఠశాలలలో రీమిడియేషన్ ద్వారా విద్యాబోధన జరగాలి

**- ఎమ్. ఇ.ఓ. టి.ప్రభాకర్.**






**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 20 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా లోని వెంకటాపూర్ మండల కేంద్రంలో జెడ్ పి ఎస్ ఎస్ వెంకటాపూర్ లొ నిర్వహిస్తున్న మూడు రోజుల మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ ను మండల విద్యాశాఖ అధికారి టి.ప్రభాకర్ అలాగే స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక , హాజరై శిక్షణ కార్య క్రమాన్ని ఆరంభించారు. ఈ శిక్షణకు మండలంలోని సగం మంది ఉపాధ్యాయులు మొదటి దఫా శిక్షణకు దాదాపుగా 26 మంది ఉపాధ్యాయులు హాజరైనారు . మండల విద్యాధికారి ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతి ఒక్కరూ చాలా చక్కగా తెలుగు, ఆంగ్లం మరియు గణితం నందు రీ మిడీయేషన్ కి సంబంధించిన సమాచారం ఇక్కడ శిక్షణ పొంది శిక్షణ అనంతరం తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించడం జరిగింది .అనగా ఎఫ్ ఎల్ ఎన్ లో విద్యార్థులు సామర్థ్యల వారీగా వెనుక బడుటకు గల అంశాలలో శిక్షణ పొంది మంచి రిజల్ట్ వచ్చిన ఎలా కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్పీలు, ఏ .రాజయ్య, టి. రాజేష్ కుమార్ లు హాజరై తమ విలువైన సమాచారం ను అందించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్పీలుగా రజిత , సునంద , శ్రీనివాస్, అలాగే చందర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల లోని, ప్రధానోపాధ్యాయులు, మొహమ్మద్ సర్వర్ అహ్మద్, రమేష్ , రాజేందర్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత అమరులను యాది చేసుకుందాం

**- కల్లు గీత హక్కులకై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి తో పోరాడుదాం**
**- గీతన్నల రణభేరి చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ**





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 20( పీపుల్స్ న్యూస్ )**
ములుగు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికుల కు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు కల్లుగీత కార్మికుల రణభేరి చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లాఅధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ కల్లుగీత కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలో ని సంఘం కార్యాలయంలో గోవిందరావుపేట మండల కార్యదర్శి వత్సవాయి సారయ్య గౌడ్ అధ్యక్షతన బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా సంఘం నాయకులునర్సయ్య గౌడ్.రవిగౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ఆగస్టు 2న మహబూబాబాద్ లో కల్లుగీత కార్మికుల రణభేరి చైతన్యబస్సు యాత్ర ప్రారంభమై అన్ని జిల్లాలో యాత్ర కొనసాగుతూ18 తారీఖున హైదరాబాదులో ట్యాంక్ బండ్ దగ్గర ముగింపు బహిరంగ సభ ఉంటుందని వారు అన్నారు. ములుగు జిల్లాలో ఆగస్టు 16న ఉదయం11గంటలకు కల్లుగీత రణభేరి చైతన్య బస్సు యాత్ర ములుగు వస్తుందని ములుగు లో భారీ ర్యాలీ పంక్షన్ హాల్ ల్లో సభ జరుగుతుందనిఅన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లాలో 30 వేలకు పైన కల్లు గీత కార్మికుల కుటుంబాలు ఉన్నాయన్నారు. అన్ని సొసైటీలకు భూమి కొనుగోలు పథకం ద్వారా తాటి ఈత ఖర్జూర చెట్లు మొక్కలు పంపిణీ చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న టాడి కార్పొరేషన్ చెక్కులు మరియు ఎక్స్ గ్రేషియాలు తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఏజెన్సీలోని కల్లుగీత కార్మిక సమస్యలను ముఖ్యమంత్రి గారు తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. వృత్తి పింఛన్ 4000 ఇవ్వాలని 10 లక్షల ఎక్స్ గ్రేషియా జీవో విడుదల చేయాలని వారు అన్నారు.జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సమస్యల పరిష్కారం కోసం జరుగు కల్లుగీత చైతన్య రణభేరి బస్సు యాత్రను జిల్లాలోని అన్ని సొసైటీల నుండి ఇంటికి గౌడు ఊరికే వాహనంతో పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్ పులి రమేష్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ గౌడ్ నక్క యాకయ్య గౌడ్ లోడే శ్రీనివాస్ గౌడ్. దొమ్మటి సదయ్య గౌడ్ మండల కార్యదర్శి గండు సదయ్య గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ బెల్లంకొండ నరేష్ గౌడ్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ మల్లంపల్లి మండల బాధ్యులు కక్కర్ల సాంబయ్య గౌడ్ తో పాటు 25 మంది కల్లు గీత పాల్గొన్నారు.

# గాంధీనగర్ గ్రామంలో పరిశుభ్రత, నీటి సంరక్షణపై ఇంటింటి అవగాహన కార్యక్రమం

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 20( పీపుల్స్ న్యూస్)**
సోమవారం గాంధీనగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో బాలవికాస ప్రతినిధులు మరియు బాలవికాస గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బానోత్ వెంకన్న,కమిటీ సభ్యులు సంయుక్తంగా ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజలకు పరిశుభ్రత, నీటి సంరక్షణ మరియు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి నీటి సంరక్షణకు తోడ్పడాలని వివరించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలకు సూచించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిశుభ్రత పాటిస్తూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ శ్రీమతి బానోత్ నిర్మల వెంకన్న పిలుపునిచ్చారు.ఈ



అవగాహన కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లపు మహేష్ వార్డుమెంబర్లు మాలోత్ శంకర్, రామావత్ సంధ్యా బిక్షురాథోడ్,బాలవికాస ప్రతినిధులు వినయ్, శంకర్ , బాలవికాస కమిటీ సభ్యులు లిక్కి నరేష్,బెల్లి సురేష్, భూక్య రాజేందర్, రామావత్ బిక్షురాథోడ్ నూకల బిక్షం, పెద్దబోయిన వెంకన్న, బొల్ల రాజాలు,పుప్పాల కిరణ్ గ్రామస్థులు పాల్గొన్నారు

# నీరు విడుదల చేయకుంటే ఆత్మహత్యలే శరణ్యం రైతు ఆవేదన

**(రామప్ప )ములుగు జిల్లా ప్రతినిధి జూలై 20( పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లాలోని ప్రధాన జల వనరుల ఆయన రామప్ప చెరువు నుంచి ఖరీఫ్ సాగుకు నీటిని విడుదల చేయకుంటే ఆత్మహత్యల శరణ్యమని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సాగు కోసం నీటిని విడుదల చేసి విత్తనాలు సరపర చేసిన అధికారులు సాగుకు నీటిని సరఫరా చేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం చెరువులో 26 ఫీట్ల ఆరించుల నీరు ఉందని ఖరీఫ్ సాగు నీరు సరిపోతుందని రైతులు వ్యక్తం చేశారు



మంగళవారం,
జూలై 21, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హైదరాబాదులో పీవీ నరసింహారావు ఎక్సలెన్స్ అవార్డు.






**ఖమ్మం/జులై20/(పీపుల్స్ న్యూస్)** అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి పీవీ నరసింహారావు ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును దివ్యమూర్తి యొక్క ప్రతిభను చూసి కళానిలయం కల్చరల్ మరియు సోషల్ ఆర్గనైజేషన్ వారు అందజేశారు. ఈ అవార్డును దివ్యమూర్తి హైదరాబాదులో అబిడ్స్‌ని బొగ్గులకుంట లో గల తెలంగాణ సారస్వత పరిషత్తులో డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో రిటైర్డ్ డీఈవో నన్నపరాజు రామేశ్వరరాజు చేతుల మీదుగా అందుకున్నారు. తదనంతరం ప్రముఖులు గుగ్గిళ్ల దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం మరియు సన్మానం జరగడం సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 78 అవార్డులు వచ్చాయని, 142 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి నరసింహమూర్తి, సంస్థ అధ్యక్షులు పుష్పాలత, సంస్థ సెక్రెటరీ సురేందర్, దుర్గాభవాని, చందు ఆంజనేయులు, రఫీ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పోలీసుల సమర్ధవంతమైన దర్యాప్తుతో కీలక కేసులో న్యాయం విజయం

**మల్కాజ్గిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 20 (పీపుల్స్ న్యూస్) :** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఓ కేసులో సెషన్స్ కోర్టు, కుషాయిగూడ నలుగురు నిందితులను సెక్షన్లు 307, 120(దీ) తీ/ష 34 ×పీసీ కింద దోషులుగా నిర్ధారించి, ఒక్కొక్కరికి 5 సంవత్సరాల సాధారణ కారాగార శిక్షతో పాటు ?1,000 జరిమానా విధించింది. ఈ తీర్పు నేరస్థులు చట్టం నుంచి తప్పించుకోలేరనే సందేశాన్ని మరోసారి బలంగా చాటుతోంది. ప్రజల భద్రత, న్యాయం పరిరక్షణలో మల్కాజిగిరి పోలీసులు నిబద్ధతతో, సమర్థవంతంగా పనిచేస్తూనే ఉంటారు.

# కుషాయిగూడలోని ఎన్ఎఫ్సీ లో సెక్యూరిటీ మాక్ డ్రిల్









**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 20 (పీపుల్స్ న్యూస్) :** కీలక సంస్థల భద్రతను మరింత బలోపేతం చేయడం , అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనను నిర్ధారించడం లక్ష్యంగా కుషాయిగూడలోని ఎన్ఎఫ్సీ లో సోమవారం ఉదయం సెక్యూరిటీ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, భద్రతా ఏర్పాట్లు, స్పందన విధానాలు , సమన్వయ చర్యలను సమీక్షించారు. భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన అంశాలను పరిశీలించారు. భద్రతలో రాజీ లేదు... అప్రమత్తతలో తగ్గేదే లేదన్నారు.

# ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- సి సి కెమెరా 100 మంది పోలీసులతో సమానం అవుతుంది.
- 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.
- 'నేను సైతం' కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పోలీసుల పిలుపు











**ఏటూరునాగారం, ములుగు జిల్లా ప్రతినిధి జూలై 20 (పీపుల్స్ న్యూస్)** డిజిపి ఉత్తర్వుల మేరకుములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ సూచనలతో, ములుగు డీఎస్పీ రవీందర్ పర్యవేక్షణలో, పస్రా సీఐ దయాకర్ ఎస్ ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నేను సైతం" కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా డంపెల్లిగూడెం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సీతారాం, వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో 9 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే పస్రాకు చెందిన సంపత్ రెడ్డి తన నివాసంలో 3 సీసీ కెమెరాలు, చల్వాయి గ్రామానికి చెందిన దుకాణదారుడు నర్సయ్య తన షాపు వద్ద 3 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో సీసీ కెమెరాలు అత్యంత కీలకమని తెలిపారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అవుతుంది అన్నారుప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో, ప్రతి ఇంటికి, ప్రతి వ్యాపార సంస్థకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సీసీ కెమెరాల ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు, సంఘటనలపై వేగంగా దర్యాప్తు చేపట్టేం దుకు ఎంతో ఉపయోగపడుతు ఒదని పోలీసులు పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 1 లోపు సిపిఎస్ రద్దు చేయకపోతే ఉద్యమం ఉద్ధృతం.

- పి ఆర్ టి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్.







**రేగొండ,జులై20(పీపుల్స్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 1 లోపు సిపిఎస్ రద్దు చేయకపోతే తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భూపాలపల్లి జిల్లా పిఆర్టియుఎస్ ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ పేర్కొన్నారు.పి ఆర్ టి యు ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్ గౌడ్,సూదం సాంబమూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా చల్లగరిగ, గోపాలపురం, జడల్పేట, నైనపాక, భీష్మనగర్, జూకల్ పాఠశాలలతో పాటు చిట్యాల మోడల్ స్కూల్‌లోని ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు చేపట్టారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. సెప్టెంబర్ 1వ తేదీలోపు జూను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పి ఆర్ సి రిపోర్టును తక్షణమే తెప్పించుకొని, 50% ఫిట్మెంట్ తో నూతన పి ఆర్ సి ను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హెల్త్ కార్డులను తక్షణమే వినియంలోకి తీసుకురావాలని, అదేవిధంగా మోడల్ స్కూల్, గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా హెల్త్ కార్డులను వర్తింపచేయాలని కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.అంతే కాకుండా సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఈ హెల్త్ కార్డులను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోని పక్షంలో సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటించి, పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ సాంబమూర్తి గిరగాని కృష్ణ వాసంతి జిల్లా ఉపాధ్యక్షులు నూకల లింగయ్య దొడ్డ శ్రీలత దొడ్డ శ్రీలత చిలకామారి సదానందం పల్లవి రెడ్డి తదితరులు బాధ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీ రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఇకపై ఆర్టీసీ బస్సులు ఆగనున్నాయి

- గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక బస్సును మంజూరు చేయాలని కౌన్సిలర్ కే. గణేష్ విజ్ఞప్తి



**అలియాబాద్,, జూలై 20:** అలియాబాద్ మున్సిపాలిటీపరిధిలో లేలుగడి మలక్పేట్ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్పేట్ 6వ వార్డు కౌన్సిలర్ కే. గణేష్ మరోసారి ప్రజల తరఫున అధికారుల దృష్టికి కీలక సమస్యను తీసుకెళ్లారు.అంబేద్కర్ కాలనీ రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆగకపోవడంతో ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్ కే. గణేష్ హకీంపేట్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీ రిక్వెస్ట్ స్టాప్ వద్ద వెళ్లే అన్ని సంబంధిత ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామానికి ప్రత్యేక బస్సు సర్వీసును మంజూరు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.వినతిపై సానుకూలంగా స్పందించిన హకీంపేట్ డిపో మేనేజర్, ఇకపై అంబేద్కర్ కాలనీ రిక్వెస్ట్ స్టాప్ వద్ద బస్సులు ఆగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రత్యేక బస్సు సర్వీసు ప్రతిపాదనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలిపారు.ఈ హామీతో అంబేద్కర్ కాలనీ ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న బస్సు నిలుపుదల సమస్యకు పరిష్కారం లభించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేసిన కౌన్సిలర్ కే. గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అవసరాలపై స్పందిస్తూ రవాణా సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టడం స్థానిక అభివృద్ధికి దోహదపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేక బస్సు సర్వీసు కూడా మంజూరైతే అంబేద్కర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరనుంది.

# క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగానే ఎల్‌నినోను ఎదుర్కోవాలి

- ●డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ●క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనానికే జిల్లా సమీక్షా సమావేశాలు
- ●అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టాలి
- ●వర్షపాతం లోటుపై ప్రతి రైతుకు స్పష్టమైన సమాచారం చేరాలి
- ●గతేడాది--ఈ ఏడాది నీటి లభ్యతపై నివేదిక విడుదల చేయాలి
- ●నాగార్జునసాగర్, పాలేరు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు లేదు
- ●త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి
- ●ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను ముందుగానే సిద్ధం చేయాలి
- ●రైతు వేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను వివరించాలి
- ●బోర్ల ఆధారంగా నీటి అధిక అవసరమున్న పంటలు వేయొద్దు
- ●రాజీవ్ లింక్ కాలువ ద్వారా నీటి తరలింపుపై వెంటనే నివేదిక ఇవ్వాలి







**ఖమ్మం/జూలై20/(పీపుల్స్ న్యూస్)**
ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను శాస్త్రీయ అంచనాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు, శాఖల సమన్వయంతోనే సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎల్‌నినో పరిస్థితులు, వర్ష పాతం, త్రాగునీటి లభ్యత, సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల ప్రణాళికలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.సమావేశంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ ఎల్‌నినో పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. జూలై 15 నాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 35 శాతం వర్షపాతం లోటు నమోదైందని, రైతులు ప్రస్తుతం పత్తి అధికంగా సాగు చేశారని, వర్షాలు వస్తే వరి పంట వేద్దామని చూస్తున్నారని, భూగర్భ జలాలు గలవారు వరి పంట సాగుకు ముందుకు వెళ్తున్నారని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ భూగర్భ జలాలు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాబోయే రెండు నెలల్లో మరింత తగ్గిపోతాయని, రైతులు ఎవరు వరి పంట సాగు చేయవద్దని ఆయన కోరారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే జిల్లాల్లో సమీక్షా సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి పారుదల, ప్రణాళిక, వ్యవసాయ, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు కార్యాచరణను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం లోటు ఎంత, దాని ప్రభావం ఏమిటనే అంశాలపై ప్రతి రైతుకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం వద్ద ఉన్న వాస్తవ సమాచారం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గత ఏడాది, ఈ ఏడాది నీటి వనరుల లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితిపై వివరాలతో ప్రణాళిక శాఖ సమగ్ర నివేదిక సిద్ధం చేసి మీడియాకు, క్షేత్రస్థాయి అధికారులకు, రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించిన మేరకు రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించుకోవచ్చో అన్ని సాంకేతిక అవకాశాలను పరిశీలించి తక్షణమే సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వర్షపాతం పరిస్థితులు, నీటి వనరుల లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను బట్టి మాత్రమే రైతులు పంటల ఎంపిక చేసుకునేలా క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు .ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, పాలేరు ఆయకట్టుకు కూడా సాగునీరు అందుబాటులో ఉండదని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. వాస్తవ పరిస్థితులను దాచకుండా అధికారులు నేరుగా రైతులతో మాట్లాడాలని సూచించారు.ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా త్రాగునీటి వనరులు సరిపోని పరిస్థితి ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ వనరులను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే ఒక సంవత్సరం త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.భూగర్భ జలాల లభ్యత ఆధారంగా మాత్రమే పంటల ప్రణాళిక రూపొందించాలని, వరి వంటి నీటి అధిక అవసరమున్న పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. పెసర, మినుములు, కందులు, అలసంద, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను మాత్రమే రైతులు సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశము ఉన్నందున బోర్ల ఆధారంగా వరి సాగు చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిందని, నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇటువంటి తీవ్రమైన కరువు పరిస్థితులు దాదాపు 150 సంవత్సరాలకు ఒకసారి సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి మండల స్థాయి అధికారి అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశముందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరా పై కూడా ప్రభావం పడే అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో బోర్లపై ఆధారపడి నీటి అధిక అవసరమున్న పంటలను సాగు చేయకుండా రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని, సమాచ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాధ్యమైనన్ని ప్రాంతాల్లో గోదావరి బ్యాక్‌వాటర్‌ను ఎత్తిపోసి చెరువులను నింపేందుకు అవసరమైన మోటార్లు, విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఇంజినీర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రస్తుతం గోదావరి నీటిని వినియోగించి చెరువులను నింపగలిగితే వచ్చే వేసవి వరకు త్రాగునీటి అవసరాలను తీర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఖరీఫ్‌లో సాగునీటికి నీరు అందుబాటులో లేని పరిస్థితుల్లో రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించాలనే అంశంపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రస్తుతం వైరా, లంకా సాగర్ జలాశయాలను త్రాగునీటి అవసరాల కోసమే నింపుతున్నా మని, పాలేరు జలాశయంలో కూడా సెప్టెంబర్-2026 వరకు మాత్రమే తాగునీటి నిల్వలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి నీటిని పాలేరు జలాశయానికి తరలించే అవకాశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి రాబోయే మూడు నెలల పరిస్థితులకే పరిమితం కాకుండా కనీసం ఒక సంవత్సరం కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.ప్రతి మండలానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ, వ్యవసాయ, నీటిపారుదల, భూగర్భ జలాల, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో స్థానిక సమాచారాన్ని విశ్లేషించి మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.ప్రతి మండలంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి మండలానికి సంబంధించిన ధృవీకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, జిల్లా స్థాయిలో సమగ్ర కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి వర్షపాతం, త్రాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జూలై 31వ తేదీ వరకు జిల్లాలో పప్పు ధాన్యాలు, అలసంద, కందులు, పెసర వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు జరిగేలా గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటికి ఉన్న అవకాశాలపై స్పష్టమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. సొంత బోర్లు ఉన్న రైతుల వివరాలను సేకరించి, ముఖ్యంగా సత్తుపల్లి ప్రాంతంలో అధికంగా వరి సాగు జరుగుతున్నందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో వరి సాగును నిరుత్సాహ పరుస్తూ కూరగాయల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన విత్తనాలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారం అధికారులకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరా త్రాగునీటి అవసరాల కోసమేనని, సాగునీటి కోసం కాదనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని సూచించారు. ఆగస్టు 1వ తేదీ నుండి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ ఏడాది అదనంగా 8 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మరో 5 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల విస్తరణ లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు.కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకపోవడం, భూగర్భ జలాలు కూడా వేగంగా తగ్గిపోతున్న పరిస్థితిని క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిగా వివరించి, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటల ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు, జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ తెలంగాణ జలసిరి, ఎల్ నినో సూపర్ స్థితిలో తీసుకునే చర్యలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్‌వో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఉమ్మడి ఖమ్మం జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా - విజయవాడతేదీ: జులై 20, 2026**
ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు అందుబాటులో ఉంటాయని.. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపిక చేసిన స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఈ శిబిరాలు సేవలందిస్తాయన్నారు. కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్‌లో పేరు, చిరునామా, జనన తేదీ, మొబైన్ నంబరు, బయోమెట్రిక్ వివరాల నవీకరణతో పాటు 5 నుంచి 15 ఏళ్లు, ఆ పైబడిన చిన్నారుల బయోమెట్రిక్ అప్‌డేట్ తదితర సేవలను పొందొచ్చన్నారు. ప్రజలకు సకాలంలో పారదర్శకంగా ఆధార్ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా విద్యార్థులకు ఆధార్ సేవలు తేలిగ్గా అందుబాటులో ఉండేలా పాఠశాలలు, కళాశాలల్లోనూ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.
(సమాచార, పౌర సంబంధాల శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా ద్వారా జారీ)

# కిరణ్ చూపు సజీవం. నేత్రదానంతో ఇద్దరికి వెలుగు

**:- మైలగాని కిరణ్ కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప నిర్ణయం సమాజానికి ఆదర్శం**



**పెద్దపల్లి,జులై 20 :-**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మైలగాని కిరణ్ (35) రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు.తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ ఆయన కుటుంబ సభ్యులు గొప్ప మానవతా దృక్పథంతో నేత్రదానం చేయాలని నిర్ణయించారు.మృతుడి తల్లి వనమాల,భార్య అనూష (28), సోదరుడు కిషోర్ నేత్రదానానికి అంగీకరించగా వెంటనే ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఐ విజన్ యాక్టివిటీ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డికి తెలియజేశారు.సమాచారం అందుకున్న వెంటనే గంట వెంకటరమణారెడ్డి నేత్రదాన సాంకేతిక నిపుణుడు ప్రదీప్ కు సమాచారం అందించి,పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని,ప్రదీప్ మరియు లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్మన్ మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో మైలగాని కిరణ్ నేత్రాలను విజయవంతంగా సేకరించారు. మైలగాని కిరణ్‌కు షాన్విక (6), షేయాన్వి (2) అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు గంట వెంకటరమణారెడ్డి,మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని ఒకరి మరణానంతరం వారి నేత్రాలు ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగులు నింపగలవని అన్నారు.ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని కోరారు.మైలగాని కిరణ్ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శరణ్య యాదవ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒరే సదయ్య,కల్వచర్ల గ్రామ ఉపసర్పంచ్ కస్ప మహేందర్, వార్డు సభ్యులు గోనె రాము,బండ సంపత్,మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య,మాజీ ఎంపీటీసీ మెట్టు కిష్టయ్య,కాటా రాజేందర్,ఆసం రాజు,గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని మృతునికి ఘనంగా నివాళులర్పించారు.

# తోటి హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**రామగుండం,జులై 20 :-**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహించిన హోంగార్డు బుట్టి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు.తోటి ఉద్యోగి అకాల మరణంతో ఒంటరైన ఆయన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో గోదావరిఖని,రామగుండం సబ్ యూనిట్లలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ.49,000/-లను సోమవారం అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్ సమక్షంలో శ్రీనివాస్ తల్లికి అందజేశారు.ఈ సందర్భంగా తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన హోంగార్డులను అడిషనల్ డీసీపీ అభినందించి,వారి సేవాభావాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీలు ప్రతాప్,రమేష్,ఆర్ఐ (హోంగార్డ్స్) పెద్దన్న, హోంగార్డులు నాథరి శ్రీనివాస్,ఇటిక్యాల సారయ్య, వేముల మహేందర్,ఎండి. ఆరిఫ్,సుద్దమల్ల మల్లేష్,మీస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలి: జేఏసీ కన్వీనర్ శివరాత్రి యాదగిరి



**జగద్గిరిగుట్ట, జూలై 20:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల సదస్సులో జగద్గిరిగుట్ట జేఏసీ కన్వీనర్ శివరాత్రి యాదగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసులు ఉన్నా లేకున్నా తెలంగాణ ఉద్యమంలో పూర్తిస్థాయిలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలని కోరారు. స్థానిక జేఏసీ కన్వీనర్లతో సమావేశాలు నిర్వహించి అర్హులైన ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.అలాగే ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం, ఆరోగ్య బీమా, వారి పిల్లల విద్యకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని, తెలంగాణ కోసం పోరాడిన వారిని “తెలంగాణ సమరయోధులు”గా అధికారికంగా గుర్తించి నెలవారీ పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సులో ఉద్యమకారులు, జేఏసీ సభ్యులు డప్పు రావస్వామి, ప్రవీణ్‌తో పాటు జగద్గిరిగుట్ట జేఏసీ ప్రతినిధులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం , రథోత్సవం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 20 (పీపుల్స్ న్యూస్) :** బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానంలో ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించనున్న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం , రథోత్సవం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయి. ఈ కళ్యాణోత్సవం , రథోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావిస్తున్నారు.భక్తుల భారీ సమూహం , ఆలయం చుట్టూ వాహనాల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున, బల్కంపేట పరిసర ప్రాంతాలలో మోస్తరు ట్రాఫిక్ నిలిచిపోయే అవకాశం ఉంది. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే రహదారులను నివారించాలని, ప్రత్యామ్నాయ మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపులను ఉపయోగించాలని సూచించారు. జూలై 21 నుండి 22 వరకు గ్రీన్ ల్యాండ్స్, మాతా టెంపుల్, సత్యం థియేటర్ వైపు నుండి బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, ఫతేనగర్ ఫ్లైఓవర్ , ఫతేనగర్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను ఎస్ఆర్ నగర్ 'టీ' జంక్షన్ వద్ద ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ – అభిలాష టవర్స్ -- బి.కె గూడ ఎక్స్ రోడ్ – శ్రీరామ్ నగర్ ఎక్స్ రోడ్ నుండి సనత్‌నగర్ , ఫతేనగర్ రోడ్ వైపు మళ్లిస్తారు.ఫతేనగర్ ఫ్లై ఓవర్ నుండి బల్కంపేట ఆలయం వైపు వచ్చే ట్రాఫిక్‌ను అనుమతించరు. ఈ వాహనాలను న్యూ బ్రిడ్జి (హైదరాబాద్ కిచెన్ మార్ట్) వద్ద ఆన్యుబి ద్వారా కట్టమైసమ్మ ఆలయం – బేగంపేట వైపు మళ్లిస్తారు.

గ్రీన్ ల్యాండ్స్ – బకుల్ అపార్ట్‌మెంట్స్ – ఫుడ్ వరల్డ్ నుండి బల్కంపేట వైపు వచ్చే ట్రాఫిక్‌ను అనుమతించరు. వీటిని ఫుడ్ వరల్డ్ ఎక్స్ రోడ్స్ వద్ద సోనాబాయి టెంపుల్ – సత్యం థియేటర్ – మైత్రీవనం / ఎస్ఆర్ నగర్ 'టీ' జంక్షన్ వైపు మళ్లిస్తారు.బేగంపేట, కట్టమైసమ్మ ఆలయం వైపు నుండి బల్కంపేట ఆలయానికి వెళ్లే ట్రాఫిక్‌ను అనుమతించరు. వీటిని బేగంపేట ఫ్లైఓవర్ – మాతా టెంపుల్ -- సత్యం థియేటర్ -- మైత్రీవనం ద్వారా గ్రీన్ ల్యాండ్స్ వైపు అనుమతిస్తారు. ఎస్ఆర్ నగర్ 'టి' జంక్షన్ నుండి ఫతేనగర్ వరకు ఉన్న ఉప-సందులు, లింక్ రోడ్లు మూసివేయబడతాయి. ఆర్ అండ్ బి కార్యాలయం, జీహెచ్ఎంసీ గ్రౌండ్, పద్మశ్రీ అపార్ట్‌మెంట్స్, డికె రోడ్ నుండి నేచర్ క్యూర్ హాస్పిటల్ రోడ్డు వైపు పార్కింగ్, ఫతేనగర్ అండర్ బ్రిడ్జి, నేచర్ క్యూర్ హాస్పిటల్, సనత్‌నగర్ లొని జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్ వద్ద భక్తుల పార్కింగ్ చేసుకోవచ్చున్నారు. ప్రయాణికులు మన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఏ Hyderabad Traffic Police ఫేస్‌బుక్ పేజీ ) ఏ న్ఖు (ట్విట్టర్ హ్యాండిల్) లలో ట్రాఫిక్ అప్‌డేట్‌లను అనుసరించాలని విజ్ఞప్తి చేయడమైనది. ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, ప్రయాణ సహాయం కోసం మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626 నంబర్‌ను సంప్రదించగలరు. పౌరులందరూ పైన పేర్కొన్న ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు.

## విధి నిర్వహణలో న్యూస్ కవర్ చేసే పాత్రికేల పై దాడి అమానుషం

**- అఖిలపక్ష నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి**



**నారాయణపేట, జూలై 20** మాగనూరు మండలం, కృష్ణ మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక అక్రమ దోపిడీని కవర్ చేయడానికి వెళ్లిన రిపోర్టర్లపై అధికార పార్టీ నాయకులు దాడి చేయడం అత్యంత దారుణం అన్నారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి . ఈ ఘటనకు వ్యతిరేకంగా సోమవారం మాగనూరు మండల కేంద్రంలోని 167 వ జాతీయ రహదారిపై నిర్వహించిన అఖిలపక్ష ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఇసుక మాఫియాకి కొమ్ము కాస్తున్న కృష్ణ మండలం ౯× నావిద్ ని వెంటనే సస్పెండ్ చేయాలనీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరామ్ రెడ్డి డిమాండ్ చేసారు.అధికార బలంతో, అధికార పార్టీ నాయకులు చేస్తున్న అక్రమాలకి ఇది నిదర్శనం అనీ బలరామ్ రెడ్డి అన్నారు.

## ఒక్క ఓటు కూడా వృధా కావద్దు

**- మహబూబ్ నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ రేవతి, మక్తల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గుత్త అమిత్ రెడ్డి**

**- సర్ పై మక్తల్ లో సమీక్ష సమావేశం**



**నారాయణపేట, జూలై 20**

ఒక్క ఓటు కూడా వృధా కావద్దనీ, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవతి మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు ఎన్నికల సంఘం సర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు సోమవారం పట్టణ అధ్యక్షులు ఎ. రవికుమార్ అధ్యక్షతన మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. .ఇట్టి సమావేశానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవతి, మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు అన్ని ఏనుమేరేషన్ ఫార్మ్ లను సకాలంలో నింపి బిఎల్ఓ లకు అందజేయాలని కోరారు. మక్తల్, అమరచింత, ఆత్మకూరు, కృష్ణ, ఉట్కూర్, మాగనూర్ ఓనర్వ మండలాల అధ్యక్షులు, దీూా లు, సూపర్వైజర్లకు దిశా నిర్దేశం చేశారు."ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదు. దీూా లు ప్రతి ఇంటికి వెళ్లి బాధ్యతగా పని చేయాలి. పార్టీ ఇచ్చిన ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో పూర్తి చేస్తే రాబోయే రోజుల్లో పార్టీలో మంచి అవకాశాలు లభిస్తాయి" అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మక్తల్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ ,మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు, అమరచింత, ఉట్కూర్, కృష్ణ, మాగనూర్, నర్వ,మక్తల్ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, యూత్ కాంగ్రెస్, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీరేశం



**చిట్యాల, జులై 20**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో జరగనున్న సమీక్ష సమావేశానికి హైదరాబాద్ నుంచి వెళ్తున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాస్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మంత్రికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను, జిట్టా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు సమన్వయమే కీలకం: సైబరాబాద్ సీపీ














**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 20 (పీపుల్స్ న్యూస్):** సరిహద్దు ప్రాంతాల్లో జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన సమాచార మార్పిడి, సంయుక్త కార్యాచరణ అత్యంత కీలకమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోల్కొండ రిసార్ట్‌లో బోర్డర్ క్రైమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షత వహించగా, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ, సంగారెడ్డి, మెదక్, తదితర సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక కమిషనరేట్ లేదా జిల్లా పరిధిలో నేరానికి పాల్పడి మరో ప్రాంతానికి పారిపోయే నేరస్థులను గుర్తించి, త్వరితగతిన పట్టుకోవడానికి పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నెట్‌వర్క్, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్రాష్ట్ర ముఠాలు, సైబర్ నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలన్నారు. ప్రతి సరిహద్దు పోలీసు యూనిట్ పరస్పరం సమాచారాన్ని వెంటనే పంచుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ , స్పెషల్ బ్రాంచ్, సైబర్ క్రైమ్ తదితర విభాగాల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాల అధికారులు తమ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ఎదురవుతున్న సవాళ్లు, నేరాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేసే అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చి, కార్యాచరణ ప్రణాళికలు మరియు అమలు వ్యూహాలను సమావేశంలో వివరించారు. రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై సమాచార మార్పిడి, సంయుక్త చెక్‌పోస్టులు, పెట్రోలింగ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా తక్షణ సమాచార వినిమయం, మిస్సింగ్ వ్యక్తులు, గుర్తుతెలియని మృతదేహాల వివరాల భాగస్వామ్యం, సీసీటీవీ కవరేజ్ విస్తరణ, సైబర్ నేరాలపై సమన్వయం, వీఐపీ బందోబస్తు, మతపరమైన పండుగలు, భారీ కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, సామాజిక ఉద్రిక్తతల నివారణ, సహజ విపత్తుల సమయంలో సంయుక్త చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డావిస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, ట్రాఫిక్ డీసీపీ ఐ శేషాద్రిని రెడ్డి, సీపీ (క్రైమ్స్) ముత్యం రెడ్డి, డీసీపీ (స్పెషల్ బ్రాంచ్) వై.వి.ఎస్. సుధీంద్ర, డీసీపీ (మహిళా, శిశు భద్రత విభాగం) సృజన కరణం, డీసీపీ (సైబర్ క్రైమ్స్) పుష్ప, రోడ్ సేఫ్టీ విభాగం అధికారులు, మెడ్చల్ ఎస్‌వోటీ డీసీపీ, ఎస్‌వోటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ--2 రవికుమార్, వివిధ సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట: డీజీపీ సి.వి. ఆనంద్

**పోలీస్ వెల్ఫేర్ సొసైటీ, ఆరోగ్య భద్రత పథకాలపై సమగ్ర సమీక్ష**

**- విద్య, వైద్యం, వివాహ సహాయం, బీమా పథకాల బలోపేతానికి ఆదేశాలు**

**- ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి: డీజీపీ**







**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో జూలై 20 (పీపుల్స్ న్యూస్) :** పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే తెలంగాణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ స్పష్టం చేశారు. సోమవారం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ సొసైటీ , ఆరోగ్య భద్రత విభాగాల సమీక్ష సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, వాటి పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారి కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించేందుకు శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పోలీసు పిల్లల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. జేఈఈ, నీట్‌తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ఉన్నత విద్యను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సిబ్బందికి వివాహ రుణాలు, వైద్య రుణాలు, విద్యా రుణాలు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు, అదనపు కార్పస్ ఇన్సూరెన్స్, వివిధ గ్రాంట్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా సమగ్ర ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు డీజీపీ వివరించారు.

**ఆరోగ్య భద్రత పథకం ద్వారా వేలాది మందికి వైద్య సేవలు**

పోలీసు ఆరోగ్య భద్రత పథకం కింద 2025 సంవత్సరంలో 33,126 మంది పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు చికిత్స పొందగా, 2026 జూన్ నాటికి 12,392 మంది ఈ పథకం ద్వారా వైద్య సేవలు పొందినట్లు వెల్లడించారు. ఇందుకోసం 2025లో రూ.181.74 కోట్లు, 2026 జూన్ నాటికి రూ.73.61 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

**గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌తో కుటుంబాలకు భరోసా**

విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఆర్థిక రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు రూ.5 లక్షలు, ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్లకు రూ.10 లక్షలు, డీఎస్పీలకు రూ.15 లక్షలు, ఐపీఎస్ , అంతకంటే పైస్థాయి అధికారులకు రూ.25 లక్షల బీమా రక్షణ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాల దుర్వినియోగం సహించం**

సంక్షేమ పథకాలను వ్యాపార దందాగా మార్చే ప్రయత్నాలను ఏమాత్రం సహించబోమని డీజీపీ హెచ్చరించారు. సంక్షేమ పథకాలు వాటి అసలు లక్ష్యానికి అనుగుణంగా అమలయ్యేలా ప్రతి ఒక్కరూ నైతిక విలువలను పాటించాలని సూచించారు. కొద్దిమంది స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తే వేలాది మంది పోలీసు కుటుంబాలు నష్టపోయే పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**సంక్షేమ నిధుల బలోపేతానికి చర్యలు**

పోలీసు క్యాంటీన్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు తదితర వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్, పోలీసు పిల్లల విద్య, సివిల్స్, గ్రూప్స్ కోచింగ్, స్కాలర్‌షిప్‌లు, వివాహ సహాయం తదితర సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలని ఆదేశించారు. ఈ పథకాల అమలుకు అవసరమైన బడ్జెట్‌ను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు.

**పారదర్శకత, జవాబుదారీతనానికి టెక్నాలజీ వినియోగం**

సంక్షేమ, ఆరోగ్య భద్రత విభాగాల్లో టెక్నాలజీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలని డీజీపీ సూచించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు, నిధుల సమీకరణ, వినియోగం, సేవల అమలు వంటి అన్ని అంశాలను సమగ్ర ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేసే విధంగా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించాలని ఆదేశించారు. వెల్ఫేర్ సేవలను పూర్తిగా డిజిటలైజ్ చేసి పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని, హోదాల వారీగా వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖకు చెందిన కమర్షియల్ కాంప్లెక్స్‌ల అద్దె రేట్లను పారదర్శకంగా నిర్ణయించి, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లీజుకు ఇవ్వాలని, శాఖ వనరులను సమర్థవంతంగా వినియోగించి సంక్షేమ కార్యక్రమాలకు అదనపు ఆదాయ వనరులు సమకూర్చాలని ఆదేశించారు.

**తక్కువ వడ్డీ రుణాలు అందుబాటులోకి**

అర్హులైన పోలీసు సిబ్బందికి ఓపెన్ ప్లాట్ రుణాలు 9 శాతం వడ్డీతో, గృహ రుణాలు 6.75 శాతం వడ్డీతో, వ్యక్తిగత రుణాలు రూ.5 లక్షల వరకు 11 శాతం వడ్డీతో, కుమార్తె వివాహానికి రూ.6 లక్షల వరకు, దేశీయ, విదేశీ ఉన్నత విద్య కోసం రూ.30 లక్షల వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. సమీక్ష ముగింపులో డీజీపీ మాట్లాడుతూ "ప్రతి సంక్షేమ పథకం అసలు ఉద్దేశం అర్హులైన ప్రతి పోలీసు ఉద్యోగికి న్యాయంగా ప్రయోజనం చేకూర్చడమే. ప్రతి రూపాయి జవాబుదారీతనంతో ఖర్చు కావాలి. పారదర్శకత, నైతికత, సమర్థవంతమైన నిర్వహణతోనే సంక్షేమ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది" అని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత అధికారులు డీజీపీకి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు అందజేశారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను డీజీపీ ఆదేశించారు. ప్రతి పోలీసు కుటుంబానికి భద్రత, సంక్షేమం కల్పించడం తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీసు శాఖ ముఖ్య లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో డీజీపీ సి.వి. ఆనంద్, డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ ఎం. భగవత్, ఏడీజీ సంజయ్ జైన్, ఐజీ (మల్టీజోన్-2) షహనవాజ్ ఖాసిం, ఐజీ (ప్రొవిజన్ అండ్ లాజిస్టిక్స్) గజరావు భూపాల్, పోలీస్ వెల్ఫేర్, ఆరోగ్య భద్రత కార్యదర్శి ఉదయ్ కుమార్ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ కుమార్, తెలంగాణ పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు గోపీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# అనారోగ్య సమస్యలతో వృద్ధుడు ఆత్మహత్య:



**చిట్యాల, జులై 20 :** అనారోగ్యం సమస్యలు, వృద్ధాప్య భారం తో వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెలిమినేడు గ్రామానికి చెందిన నీలా పాండురయ్య (70) గత కొంతకాలంగా వృద్ధాప్య భారంతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం 07:00 గంటల ప్రాంతంలో తన నివాసంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారని తెలిపారు. మృతుడి పెద్ద కుమారుడు నీలా వెంకటరావు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవికుమార్ తెలిపారు.

# రేషన్ డీలర్ కుటుంబానికి 50 వేల ఆర్థిక సాయం చేసిన జిల్లా కమిటీ



**తుర్కపల్లి జూలై 20** ఈరోజు తుర్కపల్లి మండలంలో ధర్మారం రేషన్ డీలర్ మాడోత్ అనిత గారి భర్త భగవాన్ నాయక్ కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగినది వారి కుటుంబానికి ఈరోజు జిల్లా కమిటీ తరపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు కందుల శంకర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోయలగూడెం వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ మరియు పార్వతమ్మ యాదయ్య తుర్కపల్లి మండల అధ్యక్షులు కుకుటపు నవీన్ భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ తుర్కపల్లి మండల గౌరవ అధ్యక్షుడు కందుకూరి అమర్నాథ్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు లింగస్వామి గౌడ్ నారాయణపురం మండల అధ్యక్షుడు దూడల భిక్షంగా గౌడ్ రేవల్ల సత్యనారాయణ తుర్కపల్లి ఉపాధ్యక్షులు ఎద్దు వీరస్వామి డి సర్వం నాయక్ ప్రధాన కార్యదర్శి గడ్డమీది మురళి మరియు కార్యవర్గ సభ్యులు తునికి రవీందర్ రెడ్డి ఆదిమూలం సత్యనారాయణ చీ రవి మచ్చ నగేష్ గౌడ్ టి చందా నాయక్ ఇస్మాయిల్ లయక్ పుట్టా వెంకటేశం మరియు జిల్లా డీలర్ల మిత్రులు అందరూ పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ జన్మదినం.

**- తుర్కపల్లి లో బి ఆర్ ఎస్ శ్రేణుల సంబరాలు.**



**తుర్కపల్లి, జులై 20** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,మాజీ ఎంపీపీలు బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్ ,భూక్య సుశీల రవీందర్ నాయక్, సర్పంచులు పుట్ట సాయిలు , సీత రాజు, మోతీరాం నాయక్, గుగులోతు బద్దు నాయక్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచులు పోగుల ఆంజనేయులు, బిచ్చు నాయక్, రామోజీ నాయక్, గుంటి శ్రీశైలం, హరినాయక్, నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,సీత నారాయణ, ఎల్లేష్ ,సురేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**:- గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన రామగుండం సీపీ**

**రామగుండం,జులై 20):-** ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను ఓర్పుతో విని,ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి,చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తద్వారా ఫిర్యాదుదారులకు పోలీస్ శాఖపై మరింత భరోసా, విశ్వాసం పెరుగుతుందన్నారు.ప్రజలు,బాధితులు తమ సమస్యలను నేరుగా



పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా చట్టపరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన)కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంగళవారం, జూలై 21, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## చార్‌ధామ్ యాత్రలో మరపురాని పుణ్యక్షేత్రం గుప్తకాశీ- శివుడు పాండవులకు దాగిన దివ్య క్షేత్రం విశిష్టత ఇదే!



హిందువులు అత్యంత పవిత్రంగా భావించే యాత్ర చార్‌ధామ్ యాత్ర! హిమాలయ సానువుల్లో ఆరునెలలు మాత్రమే తెరచి ఉండే కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి అనే నాలుగు దివ్యక్షేత్రాలను దర్శించడానికి చేసే యాత్రనే చార్‌ధామ్ యాత్ర అంటారు. కఠినమైన ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య, క్లిష్టమైన ఈ యాత్రలో మార్గమధ్యంలో ఎన్నో పుణ్య క్షేత్రాలు దర్శనమిస్తాయి. అలాంటి ఒక గొప్ప పుణ్యక్షేత్రమే గుప్త కాశీ! సాక్షాత్తు పరమ శివుడు కొలువైన వారణాశి నగరం తర్వాత అంతటి ప్రశస్తి చెందిన గుప్త కాశీ క్షేత్ర విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**గుప్త కాశీ ఎక్కడుంది?**

ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో సముద్ర మట్టానికి 1,319 మీటర్ల ఎత్తులో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం గుప్తకాశీ. చార్ ధామ్ యాత్రలో వెలసి ఉన్న ఈ పవిత్ర క్షేత్రం కేదార్‌నాథ్ మార్గంలో కీలకమైన ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. పరమేశ్వరుడు ఇక్కడ గుప్తంగా అంటే రహస్యంగా కొలువై ఉండిపోయాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.స్థల పురాణంమహాభారత యుద్ధం తర్వాత తమకు అంటిన బ్రహ్మహత్యాపాతం, గోత్ర హత్యా పాతకాన్ని నివారించడం కోసం శివుడిని సేవించడం తప్ప మరో మార్గం లేదని పాండవులు శ్రీకృష్ణుని ద్వారా తెలుసుకొంటారు. దీంతో వారు కాశీలో కొలువై ఉన్న పరమేశ్వరుని దర్శించి పూజించడానికి వారణాశికి బయలు దేరుతారు.

**పాండవులకు దర్శనమివ్వని శివుడు**

మహాభారత యుద్ధంలో ఎందరో యోధులు, వీరులతో పాటు భీష్మ పితామహుడు, ద్రోణుడు వంటి పెద్దలు కూడా మరణించడం పరమేశ్వరునికి కొంత వ్యగ్రత కలిగించింది. దీంతో పరమ శివుడు పాండవులను కొంత పరీక్షించదలచి కాశీలో ఉంటే వారికి దర్శనం ఇవ్వాల్సి వస్తుందని అక్కడ నుంచి బయల్దేరి హిమాలయాలకు చేరుకుంటాడు.

**గుప్తంగా దాగిన శివుడు**

వారణాశి చేరుకున్న పాండవులు శివుడు హిమాలయాలకు వెళ్లాడన్న సంగతి తెలుసుకుని వారు కూడా హిమాలయాలకు బయల్దేరుతారు. అప్పటికే శివుడు అక్కడ పాండవులకు కనిపించకుండా రహస్యంగా దాగి ఉంటాడు. శివుని వెతుకుతూ పాండవులు కూడా ఆ ప్రాంతానికి చేరుకుంటారు. ఆ ప్రదేశమే గుప్త కాశీ. శివుడు పాండవులకు దర్శనం ఇవ్వకుండా గుప్తంగా దాక్కున్నాడు కాబట్టి ఈ ప్రదేశానికి గుప్త కాశీ అనే పేరు వచ్చిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

పంచ కేదారాలు ఇవే!

అయితే గుప్త కాశీలో కూడా పాండవులకు దర్శనమివ్వడానికి ఇష్టపడని పరమేశ్వరుడు వృషభం రూపంలో పాతాళంలోకి వెళ్లడానికి సిద్ధమవుతాడు. అప్పుడు భీముడు ఆ నంది కాళ్లను గట్టిగా పట్టుకొని పైకి లాగుతాడు. దీంతో ఆ నంది ఐదు ఖండాలుగా ఖండించబడి గుప్త కాశీ చుట్టు పక్కల ఐదు భాగాల్లో పడిందని చెబుతారు. ఆ ఐదు ప్రాంతాలే పంచ కేదారాలుగా మారాయని కథనం. కేదార్‌నాథ్, రుద్రనాథ్, కల్పేశ్వర్, మధ్యమహేశ్వర్, తుంగనాథ్ ఈ ఐదింటిని పంచ కేదారాలని అంటారు. గుప్త కాశీ పంచ కేదారాల్లో ఒకటి కాదు. కానీ శివుడు తొలిసారిగా పాండవులకు వృషభ రూపంలో దర్శనమిచ్చిన ప్రదేశం ఇదే అని స్థల పురాణం.

**గుప్త కాశీ ఆలయ విశేషాలు**

తరువాతి కాలంలో పాండవులు పార్వతి దేవి అనుగ్రహం కోసం తపస్సు ఆచరించి ఆ జగన్మాత ద్వారా పరమేశ్వరుని ప్రసన్నం చేసుకుంటారు. చివరికి వారికి పరమేశ్వరుడు అర్ధనారీశ్వరుడి రూపంలో గుప్త కాశీలో దర్శనమిస్తాడు. అందువల్లే గుప్తకాశీలో మనకు ప్రధాన కాశీ విశ్వేశ్వరుడి దేవాలయం పక్కనే దేవాలయం కూడా కనిపిస్తుంది.

**నందుల నోటి నుంచి గంగా యమునలు**

గుప్త కాశీ ప్రధాన ఈ దేవాలయం ముందు ఉన్న రెండు నందుల నోటి నుంచి నిత్యం నీటి ధార వస్తూ ఉంటుంది. అందులో ఒకటి గంగా నది కాగా, మరొకటి యమునా నది. ఈ జలధారల నుంచి నీరు ఎల్లప్పుడూ ప్రవహిస్తూ మణికర్ణిక కుండంలోకి చేరుతాయి.ఈ నీరు ఎక్కడి నుంచి వస్తుందన్న విషయంపై శాస్త్రజ్ఞులు ఎన్ని పరిశోధనలు జరిపినా ఈ రహస్యాన్ని ఛేదించలేకపోయారు.

**ఆనందానుభూతి కలిగించే ప్రకృతి సౌందర్యం**

ఓ వైపు ఎత్తైన హిమగిరి సొగసులు, మరోవైపు మెలికలు తిరుగుతూ ప్రవహించే మందాకినీ నది సోయగాల నడుమ వెలసిన గుప్త కాశీ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు, మధురమైన జ్ఞాపకాలను కూడా అందిస్తుంది. గుప్త కాశీలో పరమేశ్వరుని దర్శిస్తే సకల పాపాల నుంచి విముక్తి లభించి పునర్జన్మ రాహిత్య శాశ్వత శివసాయుజ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

ఎలా చేరుకోవాలి?

ఉత్తరాఖండ్ రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్ విమానాశ్రయం నుంచి సుమారు 195 కి.మీ దూరంలోను, రిషికేశ్ రైల్వే స్టేషన్ నుంచి సుమారు 170 కి.మీ దూరంలో ఉన్న గుప్తకాశీకి చేరుకోవడానికి ఉత్తరాఖండ్ రాష్ట్ర రవాణా సంస్థ బస్సులు నిరంతరం నడుస్తుంటాయి. ఈ మార్గంలో ప్రైవేటు వాహనాలు కూడా విరివిగా లభ్యమవుతాయి.

ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో చార్‌ధామ్ యాత్ర జరుగుతోంది. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు జరిగే ఈ చార్ ధామ్ యాత్రలో భాగంగా గుప్తకాశీని సందర్శించడం

## అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!



సృష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారు అంట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్‌గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్‌ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోనూ పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య, పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరపున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేటెపోవచ్చునని విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## ఉల్లిపాయతో ఏడుపు: ఇది సెంటిమెంట్ కాదు సైన్స్!




ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు పెద్దలు. తక్కువ క్యాలరీలు, విటమిన్లు, మినరల్స్, యాంటీ-ఆక్సిడెంట్లతో నిండి ఉండే ఉల్లిపాయ వంటలకు రుచిని, మనకు ఆరోగ్యాన్ని రెండింటినీ ఇస్తుంది. కూరలు, సలాడ్లు, ఆమ్లెట్లు.. ఉల్లి కలిస్తేనే ఈ వంటలకు అసలైన రుచి! అందుకే మన వంటింట్లో దీనికి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది.

అయితే అదే వంటింట్లో రోజూ జరిగే అతిపెద్ద సెంటిమెంట్ డ్రామా ఏదైనా ఉందంటే... అది ఉల్లిపాయ కోయడమే! ఎంతటి గుండె ధైర్యం ఉన్నవారైనా సరే, చేతిలో చాకు పట్టి ఉల్లిపాయ ముక్కలు చేయడం మొదలుపెడితే చాలు... కళ్లవెంట నీళ్లు కారాల్సిందే. సినిమా సెంటిమెంట్ సీన్లకైనా ఏడవని వాళ్లు కూడా, ఉల్లిపాయ ముందు మోకరిల్లాల్సిందే.

శతాబ్దాల క్రితమే షేక్స్‌పియర్ సైతం తన 'ఆంటోనీ అండ్ క్లియోపాత్రా' నాటకంలో ఉల్లిపాయ తెచ్చే కన్నీళ్ల బాధను ప్రస్తావించారు. అయితే, ఈ కన్నీళ్ల వెనుక ఎలాంటి సెంటిమెంట్ లేదు, కేవలం సైన్స్ మాత్రమే ఉంది! ఉల్లిపాయను కోసినప్పుడు అది మన కళ్లపై డిక్లేర్ చేసే ఓ చిన్న 'కెమికల్ వార్' (జీవరసాయన పోరు) వల్లే మనకు తెలియకుండానే ఏడుపు వచ్చేస్తుంది.

ఇంతకీ ఉల్లిపాయను కోయగానే కళ్లలో నీళ్లు ఎందుకు తిరుగుతాయి? అంటే.. దీని వెనుక ప్రకృతి ప్రసాదించిన ఒక అద్భుతమైన 'సెల్ఫ్ డిఫెన్స్' (ఆత్మరక్షణ) రహస్యం దాగి ఉంది. దీని గురించి వివరంగా తెలుసుకుందాం రండి.

ఉల్లి ఆత్మరక్షణ వ్యవస్థ: ఉల్లిపాయలు భూమి అడుగున పెరుగుతాయి. అక్కడ మట్టిలో ఉండే ఎన్నో పురుగులు, జీవులు వీటిని ఆహారంగా మార్చుకోవాలని ప్రయత్నిస్తుంటాయి. ఈ దాడి నుంచి తట్టుకోవడానికి ఉల్లిపాయల్లో ప్రకృతి సిద్ధంగా ఒక అంతర్గత రక్షణ వ్యవస్థ ఉంటుంది.ఈ రక్షణ వలయం ఎలా పనిచేస్తుంది?: ఉల్లిపాయ మొక్క కణాల (శ్రీఖత్ జవత్రీశ్రీం) లోపల వేర్వేరు గదులు ఉంటాయి. ఇందులో ఒక వైపు ఒక ప్రత్యేకమైన ఎంజైమ్ (జుజుఒఎవెవ) ఉంటే, మరో వైపు ఒక ప్రత్యేకమైన అమినో యాసిడ్ (సాఎఆఅశ ఖషిఅం) దాగి ఉంటుంది.మనం ఉల్లిపాయను కత్తితో కోసినప్పుడు (లేదా ఏదైనా కీటకం దాన్ని కొరికినప్పుడు) ఆ కణాలు ఒక్కసారిగా బద్దలవుతాయి. దాంతో వేర్వేరు గదుల్లో విడిగా ఉన్న ఎంజైమ్, అమినో యాసిడ్ ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. ఈ కలయిక వల్ల ఒక రకమైన 'సల్ఫర్ సమ్మేళనం' ఎందుకు వస్తాయి?: గాల్లోకి విడుదలైన ఈ సల్ఫర్ సమ్మేళనం వాయు రూపంలో ప్రయాణించి నేరుగా మన కళ్లను చేరుకుంటుంది. ఇది కంటిపై ఉండే పొరను తాకగానే కళ్లల్లో మంట పుడుతుంది. ఆ మంట నుంచి కళ్లను రక్షించుకోవడానికి మన మెదడు వెంటనే స్పందించి, కన్నీళ్లను ఉత్పత్తి చేయమని కంటి గ్రంథులను ఆదేశిస్తుంది. దాంతో కళ్ల నుంచి నీళ్లు కారడం మొదలవుతుంది.దీనివల్ల కంటికి ఏమైనా నష్టం వాటిల్లుతుందా?: ఉల్లిపాయలు కోసేటప్పుడు వచ్చే కన్నీళ్లు, కళ్లల్లో పుట్టే మంట వల్ల కంటికి ఏమైనా శాశ్వత నష్టం జరుగుతుందా? అని చాలామంది వంట చేసేటప్పుడు ఆందోళన చెందుతుంటారు. కానీ, శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఈ మంట, కన్నీళ్లు తాత్కాలికం మాత్రమే. ఉల్లిపాయ నుంచి విడుదలయ్యే అస్థిర సమ్మేళనం మన కంటికి ఒక స్వల్ప అసౌకర్యాన్ని కలిగిస్తుంది. దీనివల్ల మన శరీరం తక్షణమే స్పందించి, తన సహజ రక్షణ వ్యవస్థ అయిన 'రిఫ్లెక్స్ టియరింగ్' (=పఞశ్రీవఞ్ ఖుతీఅఅ్ర)ను ఆన్ చేస్తుంది. అంటే, ఆ ఘాటైన పదార్థాన్ని కంటి నుంచి బయటకు పంపించడానికి కన్నీళ్లను వేగంగా ఉత్పత్తి చేసి కళ్లను క్లీన్ చేస్తుంది. ఆ సమయంలో కొంత ఇబ్బందిగా అనిపించినప్పటికీ, దీనివల్ల కంటికి లేదా కంటి పొర (జశీతీఅఅ)కు ఎటువంటి శాశ్వత నష్టం జరగదని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.మనకు కన్నీళ్లు తెప్పించే ఉల్లి 'రసాయనం' ఇదే:లాక్రిమేటర్ (): ఎలాంటి ఎమోషన్స్ (భావోద్వేగాలు) లేకుండానే మన కంటి గ్రంథులను ప్రేరేపించి, నిరంతరంగా కన్నీళ్లు వచ్చేలా చేసే పదార్థాన్ని 'లాక్రిమేటర్' అంటారు. ఉల్లిపాయలలో ఉండే 'అల్లీల్ సల్ఫైడ్' వంటి సల్ఫర్ సమ్మేళనాల వల్లే ఈ ప్రభావం కనిపిస్తుంది. ఇది వెల్లుల్లి, ఉల్లికాడల్లో (కూడా ఉంటుంది.అమైనో ఆమ్లం (: ఉల్లిపాయ కణాలలో ఉండే ఈ అమైనో (గ్రూప్, కార్బాక్సిల్ (గ్రూప్ ఉంటాయి) కన్నీళ్లు తెప్పించే రసాయన చర్యకు ప్రధాన మూలం. ప్రకృతిలో ఇలాంటి 80కి పైగా విభిన్న సైడ్ గ్రూప్స్ ఉండగా, వీటిలో 20 కంటే ఎక్కువ అమైనో ఆమ్లాలు ప్రోటీన్లను ) తయారుచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.ఎంజైమ్ : ఇది ఉల్లిపాయ కణాలలో ఉండే ఒక రకమైన బయోలాజికల్ ప్రోటీన్. మనం ఉల్లిపాయను కోసినప్పుడు, ఈ ఎంజైమ్ ఒక 'జీవరసాయన ఉత్ప్రేరకం' )లా పనిచేసి, అమైనో ఆమ్లంతో జరిగే రసాయన చర్యను వేగవంతం చేస్తుంది. తద్వారా క్షణాల వ్యవధిలోనే కన్నీళ్లు తెప్పించే వాయువు గాల్లోకి విడుదలవుతుంది. ఉత్ప్రేరకం/క్యాటలిస్ట్ (అంటే?: రసాయన శాస్త్రంలో ఒక రసాయన చర్య జరిగే వేగాన్ని పెంచే పదార్థాన్ని ఉత్ప్రేరకం అంటారు. ఇక్కడ ఉల్లిపాయలోని ఎంజైమ్ సరిగ్గా ఇదే పని చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియలో ఆ ఎంజైమ్ స్వయంగా ఎటువంటి మార్పునకు లోనవకుండా, రసాయన చర్య

## వోక్స్‌వ్యాగన్ కొత్త లగ్జరీ కార్- ధర ఎంతో తెలుసా?




భారతీయ ప్రీమియం ఎస్‌యూవీ మార్కెట్లోకి ఫోక్స్‌వ్యాగన్ ఇండియా సరికొత్త మోడల్‌ను ప్రవేశపెట్టింది. కంపెనీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్‌లో 'టైరాన్ లైఫ్' అనే కొత్త వేరియంట్‌ను అధికారికంగా విడుదల చేసింది. స్పోర్టీ లుక్ కంటే కూడా రోడ్డుపై మరింత సింప్లిసిటీ, ప్రాక్టికాలిటీని (సౌకర్యాన్ని) ఇష్టపడే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని ఈ వేరియంట్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. అయితే టాప్ మోడల్ ఆర్-లైన్ (=ఎ౹౹ఎవ) 7-సీటర్‌గా వస్తుండగా, ఈ కొత్త టైరాన్ లైఫ్ వేరియంట్ మాత్రం 5-సీటర్ ఆప్షన్‌తో మాత్రమే లభిస్తుంది.ధర ఎంతంటే?: కంపెనీ దీని ధరను రూ. 41.99 లక్షల (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించింది. ఇది టాప్-ఎండ్ మోడల్ అయిన 'ఆర్-లైన్' (=ఎ౹౹ఎవ) వేరియంట్ కంటే ఏకంగా రూ. 5 లక్షలు తక్కువ. ధర పరంగా తక్కువగా ఉన్నప్పటికీ, ఈ లైఫ్ వేరియంట్ కూడా టాప్ ఎండ్ 'ఆర్-లైన్' మోడల్ మాదిరిగానే పటిష్టమైన బిల్డ్ క్వాలిటీ, ప్రీమియం ఫీచర్లు, పవర్‌ఫుల్ ఎఅందిస్తుంది.ఛత్రపతి శంభాజీనగర్‌లో తయారీ: ఫోక్స్‌వ్యాగన్, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న తన ప్లాంట్‌లో టైరాన్ చేస్తోంది.ఎక్స్‌టీరియర్ డిజైన్: టైరాన్ లైఫ్ మోడల్‌లో ఫోక్స్‌వ్యాగన్ తన సరికొత్త డిజైన్ లాంగ్వేజ్‌ను ఉపయోగించింది. ఇది స్పోర్టీ లుక్‌లో ఉండే 'ఆర్-లైన్' కంటే చాలా క్లాసిక్, సింపుల్ అండ్ హుందాగా ఉంది. ఫ్రంట్ లుక్: కారు ముందు భాగంలో స్లీక్ ఎల్ఈడీ (హెడ్‌లైట్లు) ఉన్నాయి. ఇవి కారు వెడల్పు పొడవునా సాగే పూర్తి స్థాయి ఎల్ఈడీ లైట్ బార్‌తో కనెక్ట్ అయి ఉంటాయి. ఈ లైట్ బార్ మధ్యలో ఉండే ఇల్యూమినేటెడ్ 'లోగో' కారుకు మరింత ప్రీమియం లుక్‌ను ఇస్తుంది.బోల్డ్ బంపర్: బంపర్‌లో అడ్డంగా ఉండే స్లాట్లతో కూడిన వెడల్పాటి ఎయిర్ డ్యామ్ ఉంది. ఇది ఈ ఎస్‌యూవీకి ఒకే సమయంలో పవర్‌ఫుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌ను తెస్తుంది.సైడ్ ప్రొఫైల్: సైడ్ నుంచి చూసినప్పుడు ఈ రెగ్యులర్ టైరాన్ పొడవుగా, నిటారుగా ఉండే ఎస్‌యూవీ సిల్హౌట్‌తో కనిపిస్తుంది. దీనికి స్పష్టమైన షోల్డర్ లైన్స్, స్క్వేర్ వీల్ ఆర్చెస్, రూఫ్ రైల్స్, సూక్ష్మమైన బాడీ క్లాడింగ్ ఉన్నాయి. ఈ డిజైన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి కి మరింత దృఢమైన, ఆకర్షణీయమైన రూపాన్ని ఇస్తాయి.ఇంటీరియర్ & ఫీచర్లు: దీని క్యాబిన్ 'టైరాన్ లైఫ్ ఆర్-లైన్' ) మాదిరిగానే ఉంటుంది. అయితే ఇందులో 'ఆర్' (=) శ్రేణికి సంబంధించిన కొన్ని ప్రత్యేక బ్యాడ్జ్‌లు, స్పోర్టీ ఎలిమెంట్స్ మాత్రం కనిపించవు. ఈ వాహనంలో 15-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10.25-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్‌రూఫ్, త్రీ-జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ & వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 360-డిగ్రీ కెమెరా, 9 ఎయిర్‌బ్యాగ్‌లు, లెవల్ 2 వంటి అనేక ఫీచర్లను అందించారు.

# అమాయక ఆదివాసీలపై నిర్భందాలకు స్వస్తి చెప్పండి

**సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కే సారయ్య .**



**ఇల్లందు న్యూస్ :-** తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహసభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇల్లందుకు చెందిన గుగులొత్ కృష్ణ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఇల్లందు సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య, ఇల్లందు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ ఆదునికతకు దూరంగా కొండ కోనల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర పాలకులు దృష్టి సారించాలని, ఆదివా సీలను కేవలం ఓటుబ్యాంకుగానే పాలకులు పరిగణిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కె సారయ్య,బ్రాంచ్ కార్యదర్శి యండి.నజీర్ అహ్మద్ అన్నారు. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3 వ మహసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక ప్రాంతం పాల్వంచ లో ఈనెల 18-19 తేదిలలో జరిగాయని, ఈ మహసభలో ఇల్లందు కు రాష్ట్ర కార్యవర్గంలో ప్రాతినిధ్యం లభించటం హర్షణీయమన్నారు. ఇల్లందు నుంచి పాల్గొన్న ప్రతినిధులనుండి మహసభలొ గుగులొత్ కృష్ణ ను రాష్ట్ర టిజీఎస్ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రని ఈ సందర్భంగా కృష్ణకు వారు శుభాకా ంక్షలు తెలియజేశారు.

ఆదివాసీలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర పాలకుల దేనన్నారు. అడవులనే నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులలను ఆ అడవుల నుంచి దూరం చేసే కుట్రలు జరుగుతున్నా యని, హరితహారం పేరుతో దాడులు, నిర్భం దాలకు పాల్పడుతూ గిరిజనుల అస్తిత్వాన్ని దెబ్బ తీస్తున్నారని విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మల్లిస్తుండటంతో గిరిజన గ్రామాలు కనీస మౌలిక వసతులకు నోచుకో వడం లేదన్నారు. కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయి లో గిరిజనుల సంక్షేమంకోసం రూపొందించిన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి సాధించలేకపోతున్నార న్నారని, కొమరంభీం, బిర్షాముండ, సేవాలాల్, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజ్యాంగం కల్పించిన చట్టాల అమలు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి స్పూర్తితో హక్కుల సాధన, పెట్టుబడి దారుల ఆదిపత్యం నుండి బైటపడేందుకు ఆదివాసీ గిరిజనులు సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహ సభ లో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ రావు,బొప్పిశెట్టి సత్యనారాయణ, ఉపాద్యక్షులు దాసరి రాజారామ్,తిలక్ నగర్ ఉప సర్పంచ్ షేక్ ఖాసిం, వార్డు మేంబర్స్ బాషపాక రవి,మంచాల వేంకటేశ్వర్లు, ఆలేం రాఘవేంద్రరావు, భానోత్ రాములు, ధరావత్తు రాందాస్, సనప వేంకన్న, ఆలేం సుధాకర్, అజ్మీరా కిషోర్, మాలోత్ హరిసింగ్, బంటు యాదగిరి, శ్రీలక్ష్మి, కనకతార తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

## వెంటనే రాజీనామా చేయాలని సీఐటీయూ నిరసన




**ఇల్లందు న్యూస్:-** పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీ లో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ విద్యావేత్త పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ ను కేంద్ర ప్రభుత్వము అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ అన్నారు. ఇల్లందులో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నీట్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నీట్ పరీక్షలు వ్రాసిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని,నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీ లో కాక్రోచ్ జనతా పార్టీ నేత అభిజిత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాలు నిరసన నిరాహార దీక్షలు చేస్తున్నాయని ఈ సందర్భంగా నేడు కాక్రోచ్ జనతా పార్టీ నేడు పార్లమెంట్ మార్చ్కు పిలుపునిచ్చిందన్నారు. అనేక ప్రజా సంఘాలు మద్దతు నిచ్చాయని కానీ ఢిల్లీ పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం చిత్తుద్ధి నీ చూపక పోగా శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేయకుండా అడ్డుకుంటు ందని అబ్దుల్ నబి కేంద్ర ప్రభుత్వ చర్యను విమర్శించారు.సోనమ్ వాంగ్ చుక్ ను అరెస్టు చేసి ఆసుపత్రి లో నిర్బంధించినప్పటికీ ఆయన దీక్షను విరమించలేదన్నారు.పార్లమెంట్ లో విపక్ష ఎం పీ లు నిరసనలు వ్యక్తం చేసినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కామ నాగరాజు మోహన్ సోను వెంకటేశ్వర్లు జీవన్ రాజు ఈశ్వర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మాస్టర్ సంపత్ ను ఘనంగా సన్మానించిన

## ఇల్లందు జెకె బ్లాక్ డైమండ్ గ్రౌండ్ వాకర్ క్లబ్ సభ్యులు



**ఇల్లందు న్యూస్:-** ఇల్లందుకు చెందిన ప్రముఖ నేషనల్ కరాటే మాస్టర్ సంపత్ను కి జెకె బ్లాక్ డైమండ్ గ్రౌండ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ మాజీ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి సీనియర్ వర్కర్ సభ్యులతొ కలిసి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు ఉచితంగా కరాటే సేవలను అందిస్తున్న కుసుమ సంపత్ ఇటీవల జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు కరాటే సర్టిఫికెట్ను సైతం అందుకున్నారని వారు తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు స్వీయ రక్షణ కోసం మెలుకువలు రక్షణ కోసం ప్రత్యర్థుల నుండి తనని తాను ఎలా కాపాడుకోవాలి అన్న అంశాలను విద్యార్థులకు బోధించి వారిని కరాటేలో నిష్ణాతులుగా మార్చుతున్న సంపత్ ను వాకర్ క్లబ్ వారు సన్మానించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మండల రాము, మహేష్ యాదవ్, సిపిఐ నాగేశ్వరరావు, టీ న్యూస్ సంతోష్,ఆటో వాసు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కావేటి కొమరయ్య కాంగ్రెస్ నాయకులు ఉలింగ సతీష్, జై భారత్ బీసీ పోరాట రాష్ట్ర అధ్యక్షులు వెలిమిశెట్టి వీరన్న, స్వాతి జిరాక్స్ బిక్షపతి, ప్రముఖ వంట మాస్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంజనాపురంలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్‌పామ్ కాంప్లెక్స్ ప్రారంభం



**ఖమ్మం** అంటేనే వ్యవసాయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం కొనిజర్ల మండల పరిధిలోని అంజనాపురం గ్రామం వద్ద గోద్రెజ్ అగ్రోవెట్ ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో అనేక పరిశ్రమలు ఉండేవని ప్రస్తుతం జిల్లాలు విడిపోయిన తర్వాత ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగానికి పరిమితమైందన్నారు. ప్రధానంగా ఖమ్మం లో పాలేరు వైరా సీతారామ ప్రాజెక్టు ద్వారా వ్యవసాయానికి సాగునీరు అందుతున్నాయని వీటి ద్వారానే వ్యవసాయమే ప్రధాన వనరుగా జిల్లాలో ఉందన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతు ఆర్థికంగా ఎదగాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.46 వేలు సబ్సిడీ ఇస్తుందన్నారు. గతంలో టన్ను రూ.12,000 ఉన్న పామాయిల్ ప్రస్తుతం రూ.23 వేలకు చేరడం గొప్ప విషయం అన్నారు. ఎల్ నినో వంటి విపత్తును కూడా తట్టుకునేలా పామాయిల్ పంట ఉంటుందన్నారు. మన జిల్లాలో వైరా పాలేరు సీతారామ కెనాల్ ద్వారా 25 లక్షల ఎకరాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనువుగా ఉందన్నారు. రైతులు ఉద్యానవన పంటలు పై దృష్టి సారించాలన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్మించడం ద్వారా ఈ ప్రాంత రైతులకు జిల్లా రైతులకు ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఐదు ఆరు లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తుండగా తెలంగాణలో మాత్రం మూడు లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారని దీనిపై రైతులు దృష్టి సారించి అన్ని పంటల కంటే లాభదాయమైన పండుగ గుర్తించి పంటకు సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఇక్కడ నిర్మించిన ఈ ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్ లో నర్సరీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విత్తన ప్రయోగం మేలు రక విత్తనాల తయారీ వంటి ఏర్పాట్లు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆయిల్ ఫామ్ కు అనుకూలంగా ఉంది కావున రాష్ట్రవ్యాప్తంగా ఈ పంటను సాగు చేస్తే జిల్లాకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయిల్ ఫామ్ పంట ఒక్కసారి వేస్తే 30 సంవత్సరాల వరకు పంట దిగుబడిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోద్రెజ్ చైర్ పర్సన్ నదిర్ బి.గోద్రెజ్, గోద్రెజ్ సంస్థ ఎండీ సీఈఓ సునీల్ కటారియా, వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, వ్యవసాయ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, సిపి సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, సర్పంచులు కమల, సునీత, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పాత్రికేయుడుదాస్యం సురేంద్రబాబును పరామర్శించిన సీనియర్ జర్నలిస్ట్ పసుమర్తి లక్ష్మణ్



**ఇల్లందు న్యూస్ :-** ఇల్లెందుకు చెందిన అక్షర కలం దినపత్రిక పాత్రికేయుడు దాస్యం సురేంద్రబాబు ఇటీవల ఇల్లందు కొత్త బస్టాండ్లో స్కూటర్ స్కిడ్ కావడంతో ఎడమకాలు పాదం పైన ఫ్రాక్చర్ అయిందని తెలుసుకున్న సీనియర్ జర్నలిస్ట్ మాజీ ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, జిల్లా మెడికల్ అసోసియేషన్ నాయకులు పసుమర్తి లక్ష్మణ్, "మీ వార్త పాత్రికేయుడు "ఆదివారం వారి ఇంటికి వెళ్లి కాలు ఎలా ఉంది అని అడిగి తెలుసుకుని పరామర్శించారు. రెండు నెలల నుండి ఇబ్బంది పడుతున్న తనను విషయం తెలుసుకుని పరామర్శించేందుకు వచ్చిన సీనియర్ జర్నలిస్టు పసుమర్తి లక్ష్మణ్ కు ఆయన మిత్రుడు "మీ వార్త" పాత్రికేయునికి దాస్యం సురేంద్రబాబు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

సీనియర్ జర్నలిస్టు పసుమర్తి లక్ష్మణ్ ఎంతో బిజీగా ఉన్నప్పటికీ తనను కలుసుకునేందుకు వచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ పాత్రికేయులులో ఎవరికైనా ఇబ్బంది ఉందని తెలిస్తే స్పందించే గుణం ఉన్న పసుమర్తి లక్ష్మణ్ కు దేవుడి కరుణ కటాక్షం లభించాలని సురేంద్రబాబు ప్రార్థించారు.

# ఆ ఖాతాల్లోని ఈపీఎఫ్‌వో నిధులు లబ్ధిదారులకు ఆటో క్రెడిట్

## ఎల్ఐసీలో అన్‌క్లెయిమ్డ్ నిధులు రూ.7,318 కోట్లు




దేశంలో ఎవరూ క్లెయిమ్ చేసుకోకుండా మిగిలిపోయిన ఎల్ఐసీ నిధులు రూ.7,318.5 కోట్లు ఉన్నట్లు కేంద్రంప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సోమవారం పార్లమెంట్లో ప్రకటన చేసింది.

ఇందులో పాలసీదారుల సొమ్ము రూ.5,564.5 కోట్లు ఉంది. ఈ మొత్తం ద్వారా సంస్థకు లభించిన ఆదాయం రూ.1,753.95 కోట్లు. ఈ మొత్తం కలిపి రూ.7,318.5 కోట్లు అని కేంద్రం తెలిపింది.

ఈ ఏడాది మార్చి 31 నాటికి ఈ విలువ ఉన్నట్లు కేంద్రం తెలిపింది. మరోవైపు ఈపీఎఫ్‌వోలో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది.

ఇందులో కూడా ఎవరూ క్లెయిమ్ చేసుకోని, వినియోగంలో లేని అకౌంట్లలో దాదాపు రూ.9,330.5 కోట్లు ఉన్నాయి.

ఇదంతా ఈపీఎఫ్‌వో ఖాతాదారుల సొమ్మే. అయితే, ఇలా వినియోగంలో లేని అకౌంట్లకు ప్రస్తుతం ఎలాంటి నిధులు జమకావడం లేదు. ఇవి పూర్తి నిరుపయోగంగా ఉన్నాయి. అయితే, ఇలా చాలాకాలంగా వినియోగంలో లేని అకౌంట్లకు సంబంధించిన నిధుల్ని ఖాతాదారుల అకౌంట్లలో జమ చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది. చిన్న మొత్తాల్ని అకౌంట్లలో జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది.

రూ.1,000 కంటే తక్కువ నిధులున్న ఖాతాదారుల అకౌంట్లలోని డబ్బును, అర్హత కలిగిన, ఆధార్‌తో లింక్ అయిన లబ్ధిదారుల అకౌంట్లలోకి జమ చేస్తున్నట్లు తెలిపింది. ఇలా నిరుపయోగంగా ఉన్న ఖాతాల సంఖ్యను తగ్గించడంతో పాటు, అర్హులైన లబ్ధిదారులకు ఈ మొత్తం చేరాలన్న ఉద్దేశంతో నిధుల్ని ఆటోక్రెడిట్ చేస్తున్నట్లు కేంద్రం వివరించింది.

ఈ మిగిలిపోయిన నిధుల్ని ఇతర సంస్థలకు మళ్లిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. మిగిలిపోయిన నిధుల్ని లబ్ధిదారుల ఖాతాలకు మళ్లించడం తప్ప, ఆ నిధుల్ని ఇతర అవసరాలకు వాడుకోవాలనే ఉద్దేశం లేదని కేంద్రం తేల్చిచెప్పింది. ఆ నిధుల్ని లబ్ధిదారుల కోసం అలాగే అందుబాటులో ఉంచుతామని పేర్కొంది. అవసరమైన లబ్ధిదారుల్ని గుర్తించే, వారికి నిధుల్ని జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. ఈ ప్రక్రియ అంతా డిజిటల్ పద్ధతిలో, ఆధార్ వెరిఫికేషన్ ద్వారా సాగుతోందని కేంద్రం వెల్లడించింది

# 'చేనేత కార్మికుల సంక్షేమశీ కోసం ప్రభుత్వం కృషి'

- **భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
- **పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకరణ**





**భూదాన్ పోచంపల్లి:** చేనేత కార్మికుల సంక్షేమం, పరిశ్రమ అభివృద్ధి, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ కోసం ప్రభుత్వం పని చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ బాధ్యతలు స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణ కేంద్రంలో తెలంగాణ జాతిపిత, ఉద్యమ ప్రముఖుడు పద్మశ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, నేతన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన భారత లవ కుమార్, నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పోచంపల్లి చేనేత ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వం, చేనేత కార్మికులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం అంజయ్య, గజం గోవర్ధన్, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, బిజెపి రాష్ట్ర నాయకుడు కర్నాటి ధనంజయ, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, టై అండ్ డై అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, నాయకులు పిల్లలమర్రి శ్రీనివాస్, కౌన్సిలర్ సురపల్లి రాధికా రమేశ్, పోచంపల్లి చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు సీత శ్రీశైలం, కార్యదర్శి సూరపల్లి శ్రీనివాస్, కోశాధికారి కోడి భిక్షపతి, డైరెక్టర్లు కడవేరు చంద్రమౌళి, గంజి బసవలింగం, మహేశ్వరం నాగమణి, పాలాది జ్యోతి యాదగిరి, వివిధ సంఘాల అధ్యక్షులు, పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్



**వరంగల్ :** వరంగల్ హంటర్ రోడ్‌లోని పీఆర్ఆర్ వేడుకల మందిరంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్, కార్యదర్శిగా నాయిని అనిల్ కుమార్, కోశాధికారిగా జూలూరి కృష్ణమూర్తి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు మాటాడుతూ సంవత్సర కాలానికి నా వంతుగా పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా దాత నాయిని ఫౌండేషన్ చైర్మన్ నాయిని అనిల్ కుమార్ ఐదు కుట్టు మిషన్లు, ఇచ్చినారు అలాగే ప్రభుత్వ పాఠశాలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు, మొలుగు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు బీరువాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాబోయే రోటరీ గవర్నర్ ఎం .హరిహర ప్రసాద్, డా. సీ శరత్ బాబు హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో రోటరీ సంస్థ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. రోటరీ సభ్యులు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వెచ్చిస్తూ పేదలకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్లు, వాటర్ ప్లాంట్లు, అనాథాశ్రమాలకు మంచాలు, నిత్యావసర వస్తువులు అందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలన కోసం నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో రోటరీ కీలక పాత్ర పోషిస్తూ విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు ఏజీ పోరండ్ల రత్నాకర్ రావు, మాడూరి గణేష్, భేతి అశోక్ బాబు, తోట సంపత్, శ్రీకర్, వినయ్ ప్రసాద్, కోరే చంద్రమౌళి, పొన్న హరినాథ్, బండారు కుమారస్వామి, మొగిలి చంద్రతో పాటు హనుమకొండ, వరంగల్, నర్సంపేట, మహ బూబాబాద్ రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, కార్య దర్శులు, సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లాఠీచార్జిని నిరసిస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి
- పేపర్ లీకేజీ మాఫియాకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు
- పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు



**హనుమకొండ,:** నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, సోనమ్ వాంగ్‌చుక్ పిలుపులో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో శాంతియుతంగా ఛలో పార్లమెంట్ కి వెళ్తున్న విద్యార్థి, యువతపై కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు లాఠీ చార్జి చేయడం, భాష్పా వాయువు ప్రయోగించడం సిగ్గుమాలిన చర్య అని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్-హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ లు అన్నారు. సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 20 రోజులుగా నిరాహార దీక్ష ధర్నా నిర్వహించి, ఛలో పార్లమెంటుకు బయలుదేరిన విద్యార్థి యువతపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ, విచక్షణ రహితంగా లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు, బోయినపల్లి అజయ్ లు మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 20 మంది విద్యార్థులకు న్యాయం చేయాలని, కేంద్ర విద్యాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా అనేక రూపాల్లో ఆందోళన జరుగుతున్నప్పటికీని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడనాడి వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుండి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్త్ రఫ్ చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే తన డిమాండ్లపై కనీసం చర్చించకుండా బలవంతంగా పోలీసు బలగాలు వచ్చి దీక్షను విరమింప చేయడం అప్రజాస్వామ్యమని అని అన్నారు. దేశంలోని 24 లక్షల మంది విద్యార్థులకు మద్దతుగా న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఆందోళన చేస్తుంటే ఇలాంటి ఫాసిస్టు చర్యలకు పాల్పడటం సరైన కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 84 కి పైగా పేపర్ లీక్ ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తూ, జైళ్లలో నిర్బంధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

నీట్ పేపర్ లీక్ కారణంగా నష్టపోయిన విద్యార్థులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వానికి సంఘటిత ఉద్యమాలతో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఢిల్లీలో విద్యార్థి యువతపై జరిగిన లాఠీచార్జిని విద్యా ర్థులు, మేధావులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ముక్త కంఠంతో ఖండించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, కోశాధికారి కే.సంగీత, అశోక్, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అనిల్, సద్దాం, డోనాల్డ్, సరిత, వినయ్, గణే ష్, కార్తీక్, రాజ్ కుమార్, వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.

# ఆకలితో అల్లాడుతున్నాం

- నాలుగు నెలల నుండి ఇదే పరిస్థితి
- మాకు బువ్వ పెట్టండి
- సౌకర్యాలు లేక చదువుకి ఆటంకాలు
- భోజనం పెట్టడంతోపాటు సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు ఆందోళన



**భద్రాద్రి కొత్తగూడెం :** ఆకలితో అల్లాడిపోతున్నాం.. గత నాలుగు నెలల నుండి ఇదే పరిస్థితి ఉంది.. మాకు కడుపునిండా బువ్వ పెట్టి ఆకలి తీర్చాలని.. చదువుకునేందుకు సకల సౌకర్యాలు కల్పించాలని వేడుకుంటూ విద్యార్థులు నిరసన బాట పట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పరిధిలోని కలెక్టరేట్ పక్కన ఉన్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ హాస్టల్ లో చదువుతున్న వారికి భోజనం పెట్టడం లేదని ఆరోపిస్తూ సోమవారం యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గత కొద్ది నెలల నుండి తమకు భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దిక్కు ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని చెబుతున్నప్పటికీ ఇక్కడి యూనివర్సిటీలో అందుకు విరుద్ధంగా వాతావరణం కనిపిస్తుందని అసహనం వ్యక్తపరిచారు. భోజనం లేక అల్లాడిపోతున్నామని ఆరోగ్యపరంగా కూడా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులు వివరించారు. చదువుకునేందుకు కంప్యూటర్లు సరిగా పనిచేయడం లేదని తెలిపారు. హాస్టల్లో వసతులు సక్రమంగా లేవని వివరించారు. రాత్రి సమయంలో ఆరోగ్యపరంగా ఇబ్బంది పడితే తమకు వైద్య సేవలు కూడా అందే పరిస్థితి లేదని విచారం వ్యక్తం చేశారు. చుట్టూ చెట్లు ఉండడం మూలంగా రాత్రి సమయంలో యూనివర్సిటీ ఆవరణలో విష సర్పాలు సంచరిస్తున్నాయని వీటి వల్ల తమకు పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. హాస్టల్ కు సంబంధించిన మరుగుదొడ్లు కూడా సరిగ్గా లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఉంటున్న హాస్టల్ విద్యార్థులకు ప్రతిరోజు రుచికరమైన భోజనంతోపాటు వ్యాధుల సీజన్ దృశ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. హాస్టల్ భవనంలోని మరుగుదొడ్లను బాగు చేయడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

# టీబీ వ్యాధి భయపడే జబ్బు కాదు నయమయ్యే జబ్బు

- డిప్యూటీ డీఎంఅండ హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి
- అందరి సహకారంతో టిబి రహిత సమాజం నిర్మిద్దాం
- వైద్యాధికారి డాక్టర్ టీ కవిత



**( దంతాలపల్లి):** టీబీ ముక్త్ భారత్ పోషణ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి సహకారముతో రెండు మండలాల లోని క్షయ వ్యాధి రోగులు 27 మందికి ఒక నెల రోజులకు సరిపడ పోషకాహార కిట్లు 1కేజీ కంది పప్పు1కేజీ గోధుమపిండి1కేజీ స్వీట్ ఆయిల్ 200స్ర్తీమిల్ మేకర్ 2 ప్రోటీన్ పౌడర్ ప్యాకెట్స్ 4 కోడిగుడ్లు గల కిట్లు మరి యు మందులు ఉచితముగా డీఎండ హెచ్ ఓ సుధీర్ రెడ్డి ఎంపీడీవో అప్సర్ పాష డాక్టర్ కవిత చేతుల మీదుగా పంపిణీ చేశా రు. శక్తివంతమైన మందులు వాడే క్షయ వ్యాధి రోగులకు వ్యాధి నుండి త్వరగా బయ టపడడానికి పోషకాహారం ముఖ్యం అన్నారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతల సహ కారముతో పంపిణీ చేయడం జరిగి ందన్నా రు. చివరగా డాక్టర్ కవిత మాట్లా డుతూ అం దరి సహకారంతోనే క్షయ వ్యాధి రహిత సమా జ నిర్మాణమే ధ్యేయంగా రెండు మండలాలలోని గ్రామాలలో ఈ విధముగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే దాతలు ఎవరైనా ఉంటే వారికి తెలియపరచి క్షయ వ్యాధి రోగులకు సహాయపడేవారిని మండల వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ సర్పంచులు వారిని గుర్తించి క్షయ వ్యాధి రోగులకు చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు సిహెచ్ఓ సంజీవరావు టీబీ హెల్త్ విజిటర్ సాయి కృష్ణ సూపర్వైజర్ సుజాత క్షయ వ్యాధి నోడల్ సూపర్వైజర్ చలపతిరావు ఎల్ టి శరత్ బాబు స్వప్న రాణి శ్రీదేవి కవిత కళావతి సుమతి రామాంజలి కమల ఆశమ్మలు సైదమ్మ విమల శ్రీలత ఉమా పద్మ తదితరులు పాల్గొన్నారు

# పాత కొత్తగూడెం ఆరోగ్య కేంద్రానికి వసతులు కల్పించండి మహాప్రభో



- అదనంగా సిబ్బందిని నియమించాలి
- ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి
- స్టేషనరీ కొనుగోలుకు నిధులు ఇవ్వాలి
- భవనం లీకేజీలను సరి చేయాలి
- ప్రజావాణిలో పివైఎల్ పిఓడబ్ల్యు సంఘాల వినతి

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ పరిధిలో ఉన్న పాత కొత్తగూడెం ఏరియాలో గతంలో ఏర్పాటు చేసిన వైద్యశాలకు ప్రస్తుతం సమస్యల తాకిడి ఎక్కువగా ఉందని ప్రధానమైన సమస్యలను వెంటనే పరిష్కరించడంతోపాటు అదనంగా సిబ్బందిని నియమించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పివైఎల్ పిఓడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ పాత కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలతో పాటుగా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి ప్రహరీ గోడ కూలిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ఆ గోడకు మరమ్మత్తులు చేయలేదన్నారు. గోడ కూలి ఉండడంవల్ల ఆసుపత్రి లోపలికి పశువులు వచ్చి అపరిశుభ్రంగా తయారు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నాటిన మొక్కలను సైతం పశువుల ధ్వంసం చేయడం జరిగిందన్నారు. వర్షాకాలం కావడంతో వైద్యశాల భవనం కురుస్తుందని కారణంగా మందులు నిల్వచేసే గది అపరిశుభ్రంగా మారిందన్నారు. మందులను నిలువచేసే గదిని రిపేర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవనానికి సైతం రంగులు వేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి అవసరమయ్యే స్టేషనరీని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వైద్యశాల ఒకే వైద్యుడుతో నడుస్తుందని మరో వైద్యుని నియమించాల్సిన అవసరం ఉందన్నారు.

అంతేకా కుండా ఒక స్టాఫ్ నర్స్ తో పాటు వాచ్మెన్ ఆయాను సైతం ఏర్పాటు చేయాలన్నారు.

కరోనా కాలంలో ఎంతోమందికి పాత కొత్తగూడెం ఆసుపత్రి వైద్య సేవలు అందించిందని అలాంటి ఆసుపత్రిని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే సదుపాయాలను కల్పించడంతోపాటు సిబ్బందిని నియమించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పివైఎల్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నరేష్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పెద్ద గ్రోని ఆదిలక్ష్మి, నాయకులు ఎం.వంశీ, జీవన్, సాగర్, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నైషా విజ్ఞాన ప్రతిభ తెలంగాణకే గర్వకారణం



- అభ్యుదయ కళా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- ర్యాంకు సాధించిన నైషాకు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం :** నైషా విజ్ఞాన ప్రతిభ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పేర్కొన్నారు. ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కు స్టూడెంట్ అయిన మెడికేర్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ ప్రవీణ్ కుమార్తె నైషా "నీట్ "పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడం పట్ల పలువురు అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక గణేష్ టెంపుల్ వద్ద గల మెడికేర్ డయాగ్నొస్టిక్ సెంటర్లో సోమవారం నైషా తల్లిదండ్రులు మిత్రులు శ్రేయోభి లాషులు మెడికేర్ సిబ్బంది సమక్షంలో నైషాకు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం మద్దెల శివకుమార్ మాట్లాడుతూ ర్యాంకు సాధించిన నైషా భవిష్యత్తులో ఇంకా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి మన కొత్తగూడెం కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా ఇనుమ డింప చేయాలని ఆశీర్వదించారు. అనంతరం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ను డాక్టర్ ప్రవీణ్ దంపతులు శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శిరీష, సన్మాన గ్రహీత కుమారి నైషాలతో పాటు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, మరొక రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్, రాష్ట్ర మైనార్టీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, గోపీ, మెడికేర్ సిబ్బంది డాక్టర్ కవిత, రామ్ చందర్, లోకేష్, సంతోష్, రజని తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సూపర్ బజార్ పునర్నిర్మాణం చేపట్టాలి



- ఖాళీ చేస్తున్న క్వార్టర్లు కూలగొట్టకుండా చూడాలి
- జిఎంకి వినతి పత్రం అందించిన కార్పొరేటర్ మునిగడప పద్మ

**భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం 16వ డివిజన్ లోని పాత సూపర్ మార్కెట్ ఏరియాలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేసి రామవరం ప్రాంత అభివృద్ధికి సహకరించాలని రుద్రంపూర్ ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజుకి 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామవరం ప్రాంతం గతంలో సింగరేణి కార్మికులతో కలకలాడుతుండేదని ఆనాటి వైభవం నేడు లేదని అన్నారు. మరల పూర్వ వైభవం కోసం మార్కెట్ ఏరియాలో గల పాత సూపర్ మార్కెట్ లో నూతన భవనం నిర్మాణం చేపట్టి దానిలో సూపర్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలని కోరారు. తద్వారా దాని చుట్టూ ఉన్నటువంటి కూరగాయలు పండ్లు పూలు ఇతర షాపులు నడుపుకునే వారికి జీవనోపాధికి ఉపయోగపడేటట్లుగా నిర్మాణం చేయడం ద్వారా చాలామందికి ఉపాధి మార్గాలు దొరుకుతాయని ఆమె వివరించారు. దీనిపై స్పందించిన జిఎం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు ఇచ్చిన వినతి ప్రకారం కొత్తగూడెం, రామవరం సింగరేణి సూపర్ బజార్ల నిర్మాణం ఫైల్ అండర్ ప్రాసెస్ లో ఉందని జిఎం అన్నారని ఆమె తెలిపారు. అలాగే కార్మికులు ఖాళీ చేసిన క్వార్టర్లను కూలగొట్టడం ద్వారా ఆసాంఘిక, క్రిమి కీటకాలకు నిలయంగా మారుతున్నాయని జిఎం దృష్టికి తీసుకెళ్లారు. క్వార్టర్లను కూలగొట్టే విధానాన్ని ఆపాలని పేదవారికి ఉపయోగపడే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరారు. అలాగే మహిళా సంఘాల స్వయం ఉపాధి శిక్షణకు, వారి సమావేశాలకు ఉపయోగపడే విధంగా ఒక క్వార్టర్ను కేటాయించాలని జియం దృష్టికి మునిగడప పద్మ తీసుకెళ్లారు. అలాగే అంబేద్కర్ చమన్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి రామవరం ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండేటట్లు సహకరించాలని జిఎంకి వివరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో న్యాయవాది, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, వనం దాస్ గడ్డ శాఖ టు కార్యదర్శి ఎస్కే జలీల్ తదితరులు ఉన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



**మహబూబ్ నగర్, :** మహబూబ్ నగర్ నగరానికి చెందిన మహబూబ్ నగర్ హైస్కూల్ విద్యార్థులు మద్రాసు ఐఐటి నిర్వహించిన ఆన్ లైన్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మద్రాసు ఐఐటి కళాశాల వారు 16 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసింది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ లోని విద్యార్థుల ప్రతిభకు కొదవలేదన్నారు. ఎంతటి లక్ష్యమైనా సాధించగలరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.శాంత, ఫిజికల్ డైరెక్టర్ జియాద్దిన్, ఉపాధ్యాయులు రఘు, శివుడు తదితరులు పాల్గొన్నారు.

# నా పని స్టేడియం లోపలే ఉంది

- వారి పని బయట చేస్తున్నారు
- తన రిటైర్మెంట్ పై రోహిత్ శర్మ




ఇంగ్లాండ్‌తో జరిగే మూడో వన్డే తర్వాత భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించనున్నారని గత కొన్ని రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. బీసీసీఐ అతడికి ముందే చెప్పిందని, దాంతో హిట్ మ్యాన్ వన్డే వరల్డ్ కప్ 2027 ప్రాబబుల్స్ లో కూడా ఉండడని చర్చ జరిగింది. కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్టర్ అజిత్ అగార్కర్ సైతం రోహిత్ శర్మతో మాట్లాడటం పూర్తయిందని.. రిటైర్మెంట్ ప్రకటించడమా.. లేక వన్డే వరల్డ్ కప్ రేసులో లేడని తేలిపోవడమో జరగుతుందని అంతా అనుకున్నారు. తన కెరీర్ మొదలుపెట్టినప్పటి నుంచి రిటైర్మెంట్ వార్తలు వింటూనే ఉన్నానని, వారిని మనం అడ్డుకోలేం అని.. స్టేడియం బయట కొందరికి చాలా మజాగా ఉంటుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా ఈ వార్తలను ఇదివరకే ఖండించారు. 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో రోహిత్ భాగం అవుతారా లేదా అనే విషయంపై ఆయన క్లారిటీ ఇవ్వలేదు. తాను రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు వచ్చిన వార్తలపై రోహిత్ శర్మ తొలిసారి స్పందించారు. లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో, చివరి వన్డే ముగిసిన తర్వాత రోహిత్ తనపై వచ్చిన వదంతులపై తనదైన శైలిలో స్పందించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ (138 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్) సాధించాడు. లార్డ్స్ మైదానంలో వన్డే సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. భారత ఓపెనర్ రోహిత్ 110 బంతుల్లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు బాది స్కోరు బోర్డును నడిపించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 147 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశాడు. ఆ తర్వాత ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీతో కలిసి కూడా శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు రోహిత్. అయితే భారత్ ఈ మ్యాచ్‌లో చివరివరకూ పోరాడి ఓడిపోయింది. రోహిత్ శర్మ మాట్లాడుతూ 'మేం బర్మింగ్‌హామ్‌లో విజయంతో మంచి ప్రారంభాన్ని అందుకున్నాం. కానీ రెండో వన్డే జరిగిన కార్డిఫ్‌లో ఓడిపోయాం. ఈ రోజు బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించడంతో విజయంపై ఆశలు పెట్టుకున్నాం. చివరివరకూ పోరాడి మళ్లీ ఓడిపోయామని' అన్నాడు. నాకు తెలిసిన పని బాగా బ్యాటింగ్ చేయడం. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం. నేను అరంగేట్రం చేసినప్పటి నుండి ఇలాంటి వార్తలు వస్తూనే ఉన్నాయి. భారత్‌కు ఆడుతున్నంత కాలం ఇలాంటి మాటలు వింటూనే వచ్చాను. ఇవేవీ నాకు ముఖ్యం కాదు. మైదానంలో బరిలోకి దిగి పరుగులు చేస్తున్నానా లేదా అనేది మాత్రమే నాకు ముఖ్యం. నేను నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రతీసారి ప్రయత్నిస్తాను. జట్టు విజయంలో నా వంతు పాత్ర పోషించడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం దానిపైనే ఫోకస్ చేశాను. కొందరు మైదానం బయట నా గురించి ఏవో ప్రచారం చేస్తుంటారు. వాటిని అలాగే జరగనివ్వండి, ఇవి లేకపోతే జీవితంలో మజానే ఉండదు. నా పని స్టేడియం లోపలే ఉంది.
వారి పని బయట చేస్తున్నారని' రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ డిసైడ్ చేసే చివరి వన్డేలో మంచి ఆరంభం లభించినప్పటికీ ఓడిపోవడంతో నిరాశ చెందాను. మేం కొన్ని రన్స్ తక్కువగా చేశాం. బౌలింగ్ విషయానికి వస్తే, ఎక్కువ వన్డే క్రికెట్ ఆడని ఆటగాళ్లు చాలా మంది ఉన్నారని అందరూ అర్థం చేసుకోవాలి. వారికి సెటిల్ కావడానికి కొంత సమయం ఇవ్వాలి. ఇంగ్లాండ్‌లో ఆడటం తనకు చాలా ఇష్టమని, అయితే లార్డ్స్ వన్డే ఇన్నింగ్స్‌ను బాగా ఎంజాయ్ చేశానని, కానీ మ్యాచ్ రిజల్ట్ నిరాశకు గురిచేసిందని అన్నారు.

# బౌలర్ల ప్రవర్తనపై కెప్టెన్ గిల్ అసంతృప్తి



ఇంగ్లాండ్‌తో జరిగిన త్రీ-మ్యాచుల వన్డే సిరీస్ లో 1-2 తేడాతో ఓటమిపాలైన తర్వాత ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ టీమ్ బౌలర్ల ఫిట్‌నెస్ లెవెల్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం లార్డ్స్ వేదికగా జరిగిన క్రూషియల్ థర్డ్ వన్డేలో ఇండియా 27 రన్స్ తేడాతో ఓడిపోయి సిరీస్ ను చేజార్చుకుంది. ప్రతీ రెండు, మూడు మ్యాచ్ ల తర్వాత బౌలర్లు ఇంజ్యూరీ బ్రేక్‌డౌన్ కావడంపై గిల్ ప్రశ్నించాడు. నెక్స్ట్ ఇయర్ సౌతాఫ్రికాలో జరగబోయే మోస్ట్ ఇంపార్టెంట్ వన్డే వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నమెంట్ కు ముందు ప్లేయర్లు తమ ఫిట్‌నెస్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా లేదా అని సందేహం వ్యక్తం చేశాడు. సిరీస్ స్టార్ట్ అవ్వడానికి ముందే స్టార్ పేస్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, నితీష్ రెడ్డి గాయాల వల్ల కంప్లీట్ గా దూరమయ్యారని గుర్తుచేశాడు. గాయాల సమస్య ఇక్కడితో ఆగలేదు. యంగ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా టీ20 సిరీస్ లో హ్యామ్‌స్ట్రింగ్ టియర్ కి గురై వన్డే సిరీస్ నుంచి తప్పుకున్నాడు. సెకండ్ వన్డే లో వాషింగ్టన్ సుందర్ హ్యామ్‌స్ట్రింగ్ ప్రాబ్లెమ్ తో బాధపడగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంపాక్ట్ ఇంజ్యూరీకి గురై డిసైడర్ థర్డ్ మ్యాచ్ కు దూరమయ్యాడు. "ఇవి ఖచ్చితంగా ఆలోచించాల్సిన బిగ్ ఇష్యూస్" అని గిల్ ఓపెన్ గా ఒప్పుకున్నాడు. "మేము అనౌన్స్ చేసిన ఫస్ట్ స్క్వాడ్ లో నుంచి దాదాపు ఫైవ్ మెంబర్స్ ఈ లాస్ట్ మ్యాచ్ లో ఆడలేదు. ఒక ప్లేయర్ గాయపడితే డిఫరెంట్ కాంబినేషన్ ట్రై చేయొచ్చు, కానీ ప్రతీ మ్యాచ్ తర్వాత ఒక ప్లేయర్ మిస్ అవుతుంటే మేము కీ ట్రిక్స్ ను మిస్ అవుతున్నట్లే" అని కెప్టెన్ క్లియర్ గా చెప్పాడు.వచ్చే ఏడు సౌతాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ లో ఇండియా ఫైనల్ వరకు వెళ్తే వరుసగా 11 మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. ఒక చిన్న సిరీస్ లోనే టూ లేదా త్రీ మ్యాచ్ లు కంప్లీట్ చేయలేకపోతున్న ప్లేయర్లు, అక్కడ 11 మ్యాచ్ లు ఎలా ఆడతారని గిల్ ఆందోళన చెందాడు. "వరల్డ్ కప్ దృష్టిలో ఉంచుకుంటే మేము కంటిన్యూస్ గా 11 మ్యాచ్ లు ఆడాలి. కానీ ఇక్కడ మన ప్లేయర్లు కనీసం 2-3 మ్యాచ్ ల సిరీస్ ను కూడా ప్రాపర్ గా ఫినిష్ చేయలేకపోతున్నారు. ప్లేయర్లు కంటిన్యూస్ గా మ్యాచ్ లు ఆడలేకపోవడం చాలా పెద్ద మైనస్" అని గిల్ వ్యాఖ్యానించాడు. ఎవరి పేరు ఎత్తనప్పటికీ, మ్యాచ్ జరగబోయే రోజు ఉదయాన్నే కొందరు ప్లేయర్లు అన్‌ఫిట్ అని రిపోర్ట్ చేయడంపై గిల్ తీవ్రంగా కలవరపడ్డాడు. "ప్లేయర్లు ఒకట్రెండు మ్యాచ్ లు ఆడతారు. మ్యాచ్ ఉన్న రోజు మార్నింగ్ వచ్చి నిగిల్ ఉందంటే, మేము కంప్లీట్ డిఫరెంట్ కాంబినేషన్ తో వెళ్లాల్సి వస్తుంది. ఒక ప్లేయర్ 80 పర్సెంట్ మాత్రమే ఫిట్ గా ఉన్నప్పుడు, ఫైవ్ బౌలర్ల ఆప్షన్ తో వెళ్లడం చాలా రిస్క్ విత్ డిఫికల్ట్. ఒక గ్రూప్ గా మన టీమ్ ఫిట్‌నెస్ లెవెల్స్ ను ఖచ్చితంగా ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని నేను బలంగా నమ్ముతున్నా" అని కెప్టెన్ స్పష్టం చేశాడు.

# బుమ్రా జట్టుకు దూరమవ్వడం లోటే.!?




లార్డ్స్ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు బౌలింగ్ పూర్తిగా విఫలమైంది. మోకాలి గాయం కారణంగా సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా జట్టుకు దూరమవ్వగా.. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగాడు. ప్రసిద్ధ్ కృష్ణ ఆరంభంలో వరుసగా రెండు మెయిడన్ ఓవర్లు, 20 డాట్ బాల్స్‌తో అద్భుతంగా బౌలింగ్ చేసినప్పటికీ.. అతనికి మరో ఎండ్ నుంచి పెద్దగా సహకారం లభించలేదు. ఇంగ్లాండ్ ఓపెనర్లు జాకబ్ బెథెల్, బెన్ డకెట్ మొదట జాగ్రత్తగా బ్యాటింగ్ చేసి.. ఆ తర్వాత భారత బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ఈ జోడి తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యంతో కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పింది. ఓ వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లాండ్ జట్టుకు ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కాగా.. ఈ స్టేడియంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కావడం గమనార్హం. బెన్ డకెట్ 135 బంతుల్లో 141 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా.. జాకబ్ బెథెల్ 91 పరుగులు చేశాడు.టీమిండియా బౌలర్లు చెత్తగా బౌలింగ్ చేసి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భారత జట్టు 16 వైడ్లు, 9 లెగ్ బైలు, ఒక నో-బాల్‌తో సహా మొత్తం 26 అదనపు పరుగులు ఇచ్చింది. యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ తొలి ఓవర్లోనే 11 పరుగులు ఇచ్చాడు. కామెంటరీలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాసర్ హుస్సేన్, "ఇదే భారత బౌలింగ్ సారం" అని అన్నారు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రి కూడా భారత బౌలింగ్‌ను చాలా సాధారణంగా ఉందని అభివర్ణించారు. ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. ఇది లార్డ్స్‌లో అత్యధిక వన్డే స్కోరు. జో రూట్ కూడా భారత్ కష్టాలను మరింత పెంచాడు. కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 74 పరుగులు చేశాడు. వన్డేలలో ఇది జో రూట్‌కు వరుసగా ఆరో యాభైకి పైగా స్కోరు. ఈ సిరీస్ మొత్తంలో భారత బౌలర్లు జో రూట్‌ను ఔట్ చేయలేకపోయారు. జో రూట్ 3 ఇన్నింగ్స్‌లలో 249 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసినప్పటికీ.. 69 పరుగులు కూడా ఇచ్చేశాడు. గుర్నూర్ బ్రార్ (97 పరుగులు), ప్రిన్స్ యాదవ్ (79 పరుగులు), అర్ష్‌దీప్ సింగ్ (72 పరుగులు) బాగా పరుగులు ఇచ్చారు. ఇంగ్లాండ్ పవర్‌ప్లేలో 58 పరుగులు చేసినప్పటికీ.. అసలు నష్టం మధ్య ఓవర్లలో జరిగింది. అక్కడ వారు 203 పరుగులు జోడించారు. భారత్ చివరి 10 ఓవర్లలో 126 పరుగులు ఇవ్వగా.. అందులో 62 పరుగులు చివరి మూడు ఓవర్లలోనే వచ్చాయి. జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం భారత బౌలింగ్ యూనిట్‌ను పెద్ద దెబ్బతీసింది. కానీ కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటి నుంచి భారత్ 15 వన్డేలు ఆడగా.. వాటిలో కుల్దీప్ కేవలం ఎనిమిదింటిలో మాత్రమే ఆడాడు. వాషింగ్టన్ సుందర్ గాయం తర్వాత, మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడం అతని అతిపెద్ద బలం కాబట్టి, కుల్దీప్‌కు అవకాశం లభిస్తుందని ఆశించారు. అయినప్పటికీ జట్టు యాజమాన్యం అతడిని తుది జట్టులోకి తీసుకోలేదు. లార్డ్స్‌లో ఈ ఓటమి కేవలం ఒక మ్యాచ్‌లో ఓడిపోవడం మాత్రమే కాదు.. 2027 వన్డే ప్రపంచ కప్‌ను గెలవాలంటే కేవలం జస్ప్రీత్ బుమ్రాపై ఆధారపడటం సరిపోదని కూడా ఇది స్పష్టం చేసింది. జట్టు మధ్య ఓవర్ల బౌలింగ్, సహనం, సరైన జట్టు కూర్పుపై త్వరగా దృష్టి సారించాల్సి ఉంటుంది.

# ఆ ఇద్దరికీ రెండు నెలల బ్రేక్!?

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ముగించింది. ఆదివారం ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన మూడో వన్డేలో 27 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. రోహిత్ శర్మ(110 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లతో 138) సెంచరీతో చెలరేగినా.. విరాట్ కోహ్లీ(74), శుభ్‌మన్ గిల్(77) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. దాంతో ఈ మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-1తో కైవసం చేసుకుంది. దాంతో 7 ఏళ్ల తర్వాత భారత్‌పై ఇంగ్లండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ముగియడంతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మరో 2 నెలల పాటు ఆటకు దూరంగా ఉండనున్నారు. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్‌ను సొంతగడ్డపై వెస్టిండీస్‌తో ఆడనుంది. సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తో ఈ మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో, రెండో మ్యాచ్ సెప్టెంబర్ 30 గౌహతి వేదికగా.. మూడో వన్డే అక్టోబర్ 3 న్యూ ఛడీగఢ్‌లో జరగనుంది. ఈ రెండు నెలల బ్రేక్ సమయంలో టీమిండియా.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్, శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో సొంతగడ్డపై మూడు వన్డేల సిరీస్, ఐదు టీ20ల సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ చివర్లో ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టీ20ల సిరీస్ కోసం టీమిండియా.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. న్యూజిలాండ్ పర్యటన తర్వాత భారత్ ఎక్కువ వన్డే సిరీస్‌లు ఆడనుంది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఇది కొనసాగనుంది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్టులకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీలు.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా ఈ ఇద్దరూ కొనసాగుతున్నారు. కోహ్లీ నిలకడగా రాణిస్తుండగా.. రోహిత్ శర్మ కూడా తన బ్యాట్‌తో విమర్శలకు చెక్ పెట్టాడు. వన్డే ప్రపంచకప్ ఆడే సత్తా తనలో ఇంకా ఉందని స్పష్టం చేశాడు. ఈ ఖాళీ సమయంలో రిథమ్ కోల్పోకుండా కోహ్లీ, రోహిత్‌లు ప్రాక్టీస్ చేయనున్నారు.







# ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన మెస్సీ

**హైదరాబాద్ :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌కు తెరపడింది. ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓటమితో మెస్సీ జాతీయ జట్టుకు వీడ్కోలు పలికాడు. చివరి మ్యాచ్‌లో ట్రోఫీతో ముగించాలని ఆశించినా అది నెరవేరకపోవడంతో భావోద్వేగానికి గురయ్యాడు. 2016లో రిటైర్మెంట్ ప్రకటించినా, అభిమానుల విజ్ఞప్తితో తిరిగి వచ్చి 2021, 2024 కోపా అమెరికా టైటిళ్లు, 2022 ప్రపంచకప్‌ను అర్జెంటీనాకు అందించాడు. అనేక చారిత్రక విజయాలతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో చిరస్మరణీయ వారసత్వాన్ని విడిచిపెట్టి తన ప్రస్థానాన్ని ముగించాడు.

## మీ సినిమాలో నటించడానికి నేను రెడీ..

### రాజమౌళికి పీవీ సింధు ఫన్నీ రిక్వెస్ట్





భారత బ్యాడ్మింటన్ స్టార్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మరోసారి అంతర్జాతీయ వేదికపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేయడం తెలిసిందే. ప్రతిష్ఠాత్మక జపాన్ ఓపెన్ సూపర్–750 టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి చారిత్రక ఘనతను అందుకుంది. నిన్న జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఆమె జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి క్రీడాకారిణి అకనే యమగూచిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో సింధు 21–17, 21–17 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో జపాన్ ఓపెన్ గెలిచిన మొట్టమొదటి భారతీయ షట్లర్‌గా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే, ఈ చారిత్రక విజయం తర్వాత ఆమె సోషల్ మీడియాలో చేసిన ఒక వ్యాఖ్య క్రీడా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సింధు అద్భుత విజయంపై స్పందించిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. “ఇది నిజమైన ఛాంపియన్ కంబ్యాక్. నీ అద్భుత విజయానికి శుభాకాంక్షలు సింధు. దేశం మొత్తం నిన్ను చూసి గర్విస్తోంది“ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాజమౌళి ప్రశంసలకు సింధు అంతే ఆసక్తికరంగా, చమత్కారంగా స్పందించింది.

రాజమౌళికి ధన్యవాదాలు తెలిపిన సింధు, ఆయన దర్శకత్వంలో రాబోతున్న ‘వారణాసి’ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె రాజమౌళికి ఒక సరదా ఆఫర్ ఇచ్చింది. “భవిష్యత్తులో మీ కథల్లో ఎప్పుడైనా ఒక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పాత్ర అవసరమైతే, ఓ ‘కొత్త నటి‘గా మారడానికి నేను సంతోషంగా సిద్ధంగా ఉన్నాను“ అంటూ ట్వీట్ చేసింది. ఈ ఊహించని ఆఫర్‌తో సింధు అందరి దృష్టిని ఆకర్షించింది.

ప్రస్తుతం రాజమౌళి, సింధు మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు ఖాయమని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్రీడా మైదానంలో ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా తన చమత్కారంతో అందరినీ ఆకట్టుకుంటున్న సింధుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



## ఐశ్వర్య రాజేష్ డేరింగ్ డెసిషన్!

ఐశ్వర్య రాజేష్ కెరీర్‌లో మరో ఆసక్తికర మలుపు తిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు నటిగా తన సహజ అభినయం, ఎమోషన్స్ కు ప్రాధాన్యమున్న పాత్రలు, స్ట్రాంగ్ క్యారెక్టరైజేషన్ ఉన్న క్యారెక్టర్లతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు పూర్తిగా భిన్నంగా కనిపించేందుకు రెడీ అవుతున్నట్టు సినీ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఐశ్వర్య ఓ స్టార్ హీరో సినిమాలో కథను మలుపుతిప్పే నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లో నటించనున్నారనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. సాధారణంగా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుంటుంది. అయితే ఇటీవలి కాలంలో చాలా మంది నటీమణులు స్క్రీన్ టైమ్ కంటే పాత్రకు ఉన్న బలం, కథపై దాని ప్రభావాన్ని ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఐశ్వర్య రాజేశ్ కూడా అదే దారిని ఎంచుకుంటున్నారని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. హీరోతో జోడీగా కనిపించడం కంటే, కథను ముందుకు నడిపించే కీలక పాత్రలో కనిపించడం ద్వారా నటిగా మరో మెట్టు ఎక్కాలనే ప్రయత్నంగా దీనిని చూస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి ఐశ్వర్య రాజేష్ గ్లామర్ కంటే యాక్టింగ్ కు ప్రాధాన్యం ఇచ్చే సినిమాలనే ఎక్కువగా ఎంపిక చేసుకున్నారు. విభిన్న ఎమోషన్స్ కలిగిన పాత్రలు, సామాజిక అంశాలతో కూడిన కథలతో ఆమె ఇప్పటికే తనదైన ముద్ర వేశారు. ఇప్పుడదే ప్రయాణాన్ని మరో కోణంలో విస్తరిస్తూ, పూర్తిగా నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లను స్వీకరిస్తే అది ఆమె ఫిల్మోగ్రఫీలో స్పెషల్ చాప్టర్ గా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆడియన్స్ కూడా సంప్రదాయ విలన్ పాత్రల కంటే, పరిస్థితుల ప్రభావంతో రూపుదిద్దుకునే పాత్రలను ఎక్కువగా ఆదరిస్తున్నారు. అలాంటి పాత్రల్లో నటికి ఎమోషన్స్ తో పాటూ మానసిక సంఘర్షణను కూడా సమతూకంగా ఆవిష్కరించే అవకాశముంటుంది. అలాంటి పాత్రలను సమర్థంగా పోషిస్తే నటిగా ఆమె సామర్థ్యానికి మరో కొత్త కోణం జోడించబడుతుంది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో ఇలాంటి పాత్రలు కేవలం అలంకారంగా ఉండకుండా కథలో కీలక మలుపులకు కారణమయ్యేలా రూపుదిద్దుకుంటున్నాయి. అందువల్ల ఐశ్వర్య రాజేశ్ పోషించనున్న పాత్ర కూడా కథ దిశను మార్చే స్థాయిలో ఉండే అవకాశాలపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కమర్షియల్ సినిమా అయినా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా అయినా పాత్రలో వైవిధ్యమే తనకు ముఖ్యమనే సంకేతాన్ని ఐశ్వర్యా మరోసారి ఇవ్వబోతున్నారని ఇండస్ట్రీలో డిస్కషన్ సాగుతోంది.

## బిగ్‌బాస్ అభిమానులకు శుభవార్త.. సెప్టెంబరులో కొత్త సీజన్




బిగ్‌బాస్ అభిమానులకు జియోస్టార్ శుభవార్త చెప్పింది. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో బిగ్‌బాస్ కొత్త సీజన్లు సెప్టెంబరులో ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని జియోస్టార్ అధికారికంగా ప్రకటించింది.హిందీ బిగ్‌బాస్‌కు సల్మాన్ ఖాన్, తెలుగులో నాగార్జున, తమిళంలో విజయ్ సేతుపతి, కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్‌లాల్, బెంగాలీకి సౌరవ్ గంగూలీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా బిగ్‌బాస్ ప్రయాణం, ప్రేక్షకాదరణ, సాంస్కృతిక ప్రభావం, బ్రాండ్‌లకు ఈ షో అందించిన అవకాశాలపై ‘ఇండియాస్ బిగ్ రియాలిటీ’ పేరుతో జియోస్టార్ ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కూడా విడుదల చేసింది. గత రెండు దశాబ్దాలుగా బిగ్‌బాస్ ప్రతి సీజన్‌తో మరింత ప్రజాదరణ పొందుతోందని జియోస్టార్ ప్రతినిధులు తెలిపారు. ఈసారి ఒకేసారి ఆరు భాషల్లో కొత్త సీజన్లు ప్రారంభం కావడం షో చరిత్రలోనే అతిపెద్ద వేడుకగా నిలవనుందని పేర్కొన్నారు.

## గాడ్ ఆఫ్ వార్ లో క్రేజీ బ్యూటీ కియారా ?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న తొలి పాన్ ఇండియా సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో? చెప్పాల్సిన పనిలేదు. –డ్రాగన్– విజయం సాధిస్తే తారక్ పాన్ ఇండియా ఇమేజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని గురూజీ గాడ్ ఆఫ్ వార్ చిత్రాన్ని తెరకెక్కించాల్సి ఉంటుంది. అందుకు అన్ని రకాలుగా గురూజీ సిద్దంగానే ఉంటారు. ఇప్పటికే సినిమా కాన్సెప్ట్ లీక్ అయింది. కార్తికేయ స్వామి నేపథ్యంలో సాగే చిత్రమిది. ఆ పాత్రకు సంబంధించి తారక్ ప్రిపరేషన్స కూడా మొదలు పెట్టేసాడు. ాాశ్రీంశీ =ఝుం – చందమామ సెకెండ్ ఇన్నింగ్స్ ఊపెక్కడ? అయితే ఈ సినిమాలో హీరోయిన్ ? ఎవరు అన్నది ఇంతవరకూ ఎక్కడా చర్చకు రాలేదు. తారక్ ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉండటం..త్రివిక్రమ్ ఆదర్శ కుటుంబం సినిమాతో తల మునకలై ఉండటంతో? గాడ్ ఆఫ్ వార్ కు సంబంధించిన విషయాలు పెద్దగా చర్చకు రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ పేరు బలంగా వినిపిస్తోంది. ఇంత వరకూ కియారా– తారక్ కాంబినేషన్ ఏ సినిమా కోసం చేతులు కలిపింది లేదు. ఇదే తొలిసారి కావడంతో? ఆసక్తికరంగా మారింది. కియారాకు పాన్ ఇండియా ఇమేజ్ ఉంది. అమ్మడు హీరోయిన్ గా నటిస్తోన్న –టాక్సిక్– విజయం సాధిస్తే ఆ ఇమేజ్ రెట్టింపు అవుతుంది. ఇవన్నీ దృష్టి లో పెట్టుకునే గురూజీ కియారాకి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు ప్రత్యేకత ఉంటుంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను అద్భుతంగా తీర్చిదిద్దుతారు. కియారా అద్వాణీకి ఉన్న స్టార్ ఇమేజ్, ఎన్టీఆర్ స్థాయికి సరిగ్గా సరిపోతుందని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. తారక్ ఈ సినిమా కోసం లుక్ .. మేనరిజమ్స్‌లో మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది.! –గాడ్ ఆఫ్ వార్– అనేది పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ అవ్వడంతో? ఇందులో ఎన్టీఆర్ పాత్ర సీరియస్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఇలాంటి పాత్రకు కియారా వంటి నటి తోడైతే ఆ సినిమా స్థాయి మరో రేంజ్‌కు వెళ్తుంది. ప్రస్తుతం కియారా అద్వాణీ కూడా సౌత్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన కియారా ఎన్టీఆర్‌తో పనిచేయడం కెరీర్‌కు ఎంతో ప్లస్ అవుతుందని భావిస్తోంది. కియారా ఈ ప్రాజెక్టుకు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇస్తే? అది టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ కావడం ఖాయం.

## కొరియన్ కనకరాజులో రాసా గుమ్మడి పాట విడుదల

’మాస్ మెచ్చే అన్ని అంశాలు ఉన్న సినిమా ’కొరియన్ కనకరాజు అన్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ. ఆయన దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ హీరోగా నటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. రితికా నాయక్ కథానాయిక. సత్య కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఆగస్టు 7న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. ‘రాసా గుమ్మాడి‘ అంటూ రాయలసీమ జాతర నేపథ్యంలో సాగే ఈ మాస్ పాటకు తమన్ స్వరాలు సమకూర్చారు. కాసర్ల శ్యామ్ సాహిత్యమందించారు. నల్గొండ గద్దర్ ఆలపించారు. ఈ పాటలో వరుణ్ – దక్ష నగార్కర్ వేసిన మాస్ స్టెప్పులు.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచాయి. వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. ‘ఈ పాట అందరికీ నచ్చిందనుకుంటున్నా. మా పెద్దనాన్న చిరంజీవిని దృష్టిలో పెట్టుకుని ఈ పాటకి డ్యాన్స్ చేశా‘ అన్నారు. ‘ఇందులో వరుణ్ యాక్షన్.. సత్యతో కలిసి చేసిన కామెడీ.. అన్నీ అలరిస్తాయని అన్నారు మేర్లపాక గాంధీ.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com